
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:199 హైదరాబాద్, శనివారం, 8 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## కేబినెట్ విస్తరణకు క్లియెరెన్స్ వచ్చేనా

హైదరాబాద్, ఫిబ్రవరి 7,ఆరు బెర్తులు, ఎందరో ఆశావహులు. ఇది తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఏడాదిగా కొనసాగుతున్న సస్పెన్స్. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణపై ఎటూ కొలిక్కి రాకపోవడంతో ఒక్కోసారి ఆశావహులు

ఆశలు..చల్లబడి..మరోసారి చిగురిస్తున్నాయట. అయితే ఇప్పుడు మరోసారి తెలంగాణ క్యాబినెట్ విస్తరణ వార్త ఇంట్రెస్టింగ్‌గా మారింది. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్, సీఎం, పీసీసీ చీఫ్‌కు ఢిల్లీ నుంచి పిలుపురావడం బట్టి చూస్తుంటే..క్యాబినెట్ విస్తరణ పక్కా అన్న అంచనాకు వస్తున్నారు ఆశావహులు.సరిగ్గా ఇదే టైమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి హఠాత్తుగా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో మళ్లీ ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సీఎంతో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం పెద్దలు పిలవడం, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈసారి కచ్చితంగా మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.అయితే ఎవరెవరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నదానిపైనే కాంగ్రెస్ అధిష్టానం సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో క్యాబినెట్‌లో చోటు దక్కించుకునేందుకు పలువురు ఎమ్మెల్యేలు తమ స్థాయిలో లాబీయింగ్ చేస్తుండగా, ఏ క్షణంలోనైనా మంత్రివర్గ విస్తరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వం కొలువైన సందర్భంగా ఏర్పాటైన మంత్రివర్గమే ఇప్పటికీ కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రివర్గంలో మొత్తం 12మంది ఉండగా మరో ఆరుగురికి అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత మంత్రివర్గం విస్తరణ అన్నారు. ఆ తర్వాత దసరా, దీపావళి, సంక్రాంతి అన్ని ముహూర్తాలు గడిచిపోయాయి. ఏడాది పాలన కూడా పూర్తైంది.కానీ ఇప్పటికీ పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పాటు కాలేదు. దీంతో అమాత్య పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులు తెగ బాధ పడిపోతున్నారు. మంత్రి వర్గ విస్తరణపై చాలా మంది ఎమ్మెల్యేలు



ఆశగా ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా.. ఈసారి తమకు మంత్రి పదవి దక్కడం ఖాయమని తమ అనుచరులతో తెగ చెప్పుకుంటున్నారు.అంతేకాదు కొంతమంది అయితే ఏకంగా తమ అనుకూల మీడియాలో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లడం, ఎమ్మెల్యేలు ఎదురుచూసి చూసి చతికిల పడటం సర్వసాధారణం అయిపోయింది.మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేల లాబీయింగ్ మాత్రం ఆగడం లేదన్న చర్చ జరుగుతోంది. తమ పరిచయాలు, అనుకూల వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. మంత్రి పదవిని దక్కించుకోవడానికి ఉన్న అన్ని అవకాశాలను వాడుకుంటున్నారు నేతలు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్‌లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఎలాగైనా ఈసారి తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట.అసలు మంత్రివర్గ విస్తరణ ఆలస్యం కావడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది కాంగ్రెస్ నేతలెవ్వరికి అంతుపట్టకపోవడంతో నిరాశ నిట్టూర్పుతో ఎదురు చూస్తున్నారు. ఎందుకు కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని ఆశావహులు తలలు పట్టుకుంటున్నారు.మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే అధిష్టానం పెద్దలతో పలుమార్లు సంప్రదింపులు జరిపినా క్లారిటీ రావడం లేదంటున్నారు. ఈసారి సీఎం ఢిల్లీ టూర్ మంత్రివర్గ విస్తరణ కోసమేనని భావిస్తున్నారు. ఇప్పుడైనా మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా..లేక మళ్లీ వాయిదా పడుతుందా అనేది చూడాలి మరి.

## : ప్రధాని మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు



%ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ(%ఖీఱతీవఱఅ‌ఱతీ వీశీఱ%) ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్ (%ఖీతీఱఅఎవ%)లో 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ(%ూవీ వీశీఱ%) ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ (%జుఎఎఅబవశ్రీ ఖీఱఎతీశీఅ%)తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు.

కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ఆశీఅఅశ్రీఖ ుతీబఎజ%)తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.



## కాంగ్రెస్ గూటికి అల్లు అర్జున్ మామ

హైదరాబాద్, ఫిబ్రవరి 7, తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. మరో ఇంట్రెస్టింగ్ సీన్ చోటుచేసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా.. వీరిద్దరి భేటీలో ఏ ఏ అంశాల గురించి చర్చించారన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.అయితే.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి.. టికెట్ ఆశించిన భంగపడ్డారు. అనంతరం.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన సుమారు రెండు నెలల తర్వాత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. హస్తం తీర్థం పుచ్చుకుని దాదాపు ఏడాది గడుస్తున్న వేళ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో చంద్రశేఖర్ రెడ్డి భేటీ కావటం ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపింది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఓమారు గాంధీభవన్‌కు వెళ్లగా.. ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అల్లుడు అల్లు అర్జున్ విషయం గురించి ఏమైనా మాట్లాడారా.. లేకపోతే రాజకీయ విషయాలు ఏమైనా చర్చించారా అన్నది ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సయయంలో డిసెంబర్ 24న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వెళ్లగా.. ఆవ్యవహారంపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ




నిరాకరించడంతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. దీనిపై.. స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం.. గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ జరుగుతుండగా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడారని.. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.అయితే.. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడేనని, కాంగ్రెస్ వాది కూడా అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతానని.. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి మహేష్ కుమార్ గౌడ్‌ను కలవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణలో ఆర్టీసీ కార్మికులను చర్చలకు ఆహ్వానించిన ప్రభుత్వం

హైదరాబాద్: ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ సిద్ధమవుతోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్లు కార్మికశాఖ పేర్కొంది.

కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవీ..

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం. రెండు పీఆర్‌సీల అమలు. 2021 వేతన సవరణ అమలుచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు. కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగభద్రతపై మార్గదర్శకత్వం. పీఎఫ్, సీసీఎస్ బకాయిల చెల్లింపు. ఆర్టీసీ ఉ ద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలి.

ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలి. ఈ-బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది. వీటిని ఆర్టీసీయే తీసుకుని నడపడం వల్ల సబ్సిడీ కూడా ఆర్టీసీకి వస్తుంది.

ఆర్టీసీ అభివృద్ధికి బడ్జెట్‌లో 3% నిధుల కేటాయించాలి. సంస్థ అప్పులను టేకోవర్ చేయాలి.

మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్‌కు బదులు మహిళలకు స్మార్ట్ కార్డుల పంపిణీ. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలి.

ఆర్టీసీలో ఖాళీలను భర్తీచేయాలి. పదేళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంతో ఉద్యోగులపై పనిభారం పెరిగింది. సుమారు 16వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయగా.. వారి పనిని సర్వీసులో ఉన్న ఉద్యోగులే చేయాల్సి వస్తోంది.

పొరుగుసేవల కింద పనిచేస్తున్న విశ్రాంత అధికారులు, సూపర్‌వైజర్లను తొలగించి పదోన్నతుల ద్వారా ఆయా పోస్టులు భర్తీ చేయాలి.

కార్మికులకు 8 గంటల పనిదినాల అమలు, మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల్లోపు విధులు ముగిసేలా చూడాలి.

పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగుల నుంచి రికవరీ చేసిన సుమారు రూ.12 వేల కోట్లను యాజమాన్యం ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపించలేదు. వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలి.




## భయభ్రాంతులకు గురి చేసేందుకు కొందరు యత్నిస్తున్నట్లుంది: హైడ్రా కమిషనర్

పటాన్‌చెరు అర్బన్: సంగారెడ్డి జిల్లా ఐలాపూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న ఓ ప్లాట్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగనాథ్ అక్కడికి వెళ్లారు. తమ ప్లాట్లు కబ్జా చేస్తున్నారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఐలాపూర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్.. బాధితుల సమస్యలు విన్నారు. ఈ క్రమంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకోవడంతో వారిద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది.

అనంతరం రంగనాథ్ స్పందిస్తూ.. "భయభ్రాంతులకు గురి చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఉంది. రెండు వార్గాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటాం. కోర్టు పరిధిలో ఉన్న అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటాం. అన్ని అంశాలను పరిశీలించి 2 నెలల్లో సమస్యను పరిష్కరిస్తాం" అని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. శ్రవణ్‌కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న న్యూస్ ఛానల్ ఎండీ శ్రవణ్‌కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. చాలా మంది ముఖ్యమైన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్‌కుమార్ హస్తం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టు దృష్టికి తెచ్చారు.



ఫోన్ ట్యాపింగ్‌లో అతని పాత్రపై ఎఫ్‌ఎస్ఎల్ నివేదికలో అనేక విషయాలు ఉన్నాయన్నారు. శ్రవణ్‌కుమార్‌ను ప్రకటించబడ్డ నేరస్తుడిగా పరిగణించాలని, ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని పీపీ కోరారు. ఫోన్ ట్యాపింగ్‌తో శ్రవణ్‌కుమార్‌కు సంబంధం లేదని అతని తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తికాగా, తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.

## సీఎంగా వర్గానికి కొమ్ము కాస్తారా...

గతేడాది మణిపూర్‌లో జరిగిన అల్లర్లు ఎంతటి హింసకు దారితీశాయో.. ఎన్ని వందల మంది ప్రాణాలను తీసుకున్నాయో.. భారత్ మొత్తం చూసింది. అయితే.. ఆ అల్లర్ల వెనుక ఎవరున్నారు? హింసను ప్రేరేపించింది ఎవరనేదానిపై.. ఆ రాష్ట్ర సీఎం బీరెన్ సింగ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ఆయన పేరుతో ఓ ఆడియో క్లిప్ వైరల్ అవడమే ప్రధాన కారణం. మెయితీలు, కుకీల మధ్య జరిగిన హింసను.. సీఎం బీరేన్ సింగే ప్రేరేపించారని లీకైన ఆడియో క్లిప్ హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు.. మెయితీలకు అవకాశమివ్వండి అంటూ ఆదేశించే ఆడియో క్లిప్ వైరల్ అయింది. దాంతో వివాదం మరింత ముదిరింది.సీఎం బీరేన్ సింగ్ వ్యాఖ్యలతో సంబంధం ఉన్న ఆడియో టేపులు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాంతో.. ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకొని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. లీక్ అయిన ఆడియో క్లిప్‌లను.. హైదరాబాద్‌లోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్.. ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించింది. అందులోని వాయిస్.. సీఎం బీరెన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయిందని.. కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చారు. అదే.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఆడియో క్లిప్‌పై.. కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలనకు 3 వారాల గడువు కావాలని కోరారు. ఇలాంటి పిటిషన్ దాఖలు చేయడం వెనుక కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఉద్దేశాన్ని సైతం ప్రశ్నించారు. వారికి సైద్ధాంతిక ధోరణులు, వేర్పాటువాదుల రకాలు ఉన్నాయని మెహతా వాదించారు. పిటిషనర్ ఉద్దేశం కేవలం ఇప్పుడున్న సున్నితమైన అంశాన్ని మరింత మరిగించడమేనన్నారు. పైగా.. ఈ కేసుని మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. అయితే.. ఈ కేసుని.. తాము విచారించాలా? మణిపూర్ హైకోర్టు విచారించాలా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది.పూర్తి వాదనలు విన్న తర్వాత? సీఎం బీరెన్ సింగ్ ఆడియోకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్ అందించాలని.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ అథారిటీకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. వాస్తవానికి.. ఏడాదిన్నర కాలంగా మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.మెయితీలు, కుకీల మధ్య రేగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 250 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ.. ఆ రాష్ట్రం అట్టుడుకుతూనే ఉంది. హింసని నిలువరించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తోంది. ఓ వైపు సర్కార్ చర్యలు కొనసాగుతున్నా.. హింసను పూర్తిగా అణచివేయడంలో పూరి స్థాయిలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలున్నాయి. ఇదే సమయంలో.. హింసను ప్రేరేపించేలా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ఆదేశాలిచ్చారంటూ వచ్చిన ఆరోపణలు.. ఈ సమస్యని మరింత క్లిష్టంగా మార్చాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ.. హింసాగ్నిని చల్లార్చేందుకు, శాంతిభద్రతల్ని కాపాడేందుకు ప్రయత్నించాల్సిన సమయంలో.. ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం, హింసను ప్రేరేపించేలా ఆదేశాలిచ్చారనే ఆరోపణలు.. ఇప్పుడు దేశ రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు, హింస ఏ స్థాయికి చేరాయో అంతా చూశాం. ఇలాంటి సమయంలో.. సీఎం బీరేన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.పైకి అంతా ప్రశాంతంగానే కనిపిస్తున్నా.. మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. అక్కడి వాతావరణమంతా.. నివురుగప్పిన నిప్పులానే ఉంది. ఘర్షణలు తగ్గినప్పటికీ.. మెయితీ, కుకీ, నాగ తెగల ప్రజలు కలిసి జీవించాలనే కల.. కొన్ని నెలల కిందటే చెదిరిపోయింది. పరస్పర విశ్వాసం కోల్పోయిన అక్కడి ప్రజలు నిస్సహాయంగా మారారు. హింసాత్మక అల్లర్లు ఆగిపోయి ఏడాదిన్నర దాటినా.. మణిపూర్‌లో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఇంకా.. మెయితీలు, కుకీ తెగలు రగిలిపోతూనే ఉన్నాయి. ఇంతలోనే.. సీఎం బీరేన్ సింగ్ పేరుతో ఆడియో క్లిప్ వైరల్ అవడం.. అందులో మెయితీలకు సానుకూలంగా మాట్లాడారనే ఆరోపణలతో.. హీట్ మరింత పెరిగింది. ఈ పరిస్థితుల నుంచి మణిపూర్ ఎప్పటికి బయటపడుతుందన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయంలో మొదలైన వివాదం.. రెండు జాతుల మధ్య హింసకు దారితీసింది. అది కాస్తా.. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేసింది. ఈ భయానక పరిస్థితుల్ని భారత్ మొత్తం చూసింది. ఇప్పటికీ.. మణిపూర్‌లో ఆ రెండు తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఏడాదిన్నర కిందట అక్కడ అల్లర్లు చెలరేగినప్పుడు.. ఇండియన్ ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, పోలీసులు.. హింసను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా.. ఆ మంటలు చల్లారలేదు. ఆ సమయంలోనే పోలీసుల ఆయుధాల్ని దొంగిలించారు. అలా.. రెండు తెగల మధ్య ఘర్షణ.. మరింత హింసాత్మకంగా మారింది.మణిపూర్‌లో సంక్షోభం తలెత్తేందుకు అనేక కారణాలు ఉన్నాయి.

# నల్లారికి లైన్ క్లియరేనా



తిరుపతి, ఫిబ్రవరి 7, వైసీపీ రాజ్యసభ పదవికి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. దీంతో త్వరలో రాజ్యసభకు ఎన్నిక జరగనుంది. అయితే దీనికి సంబంధించి ఇప్పటికే బీజేపీ తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమవ్వడానికి సిద్ధమవుతుంది. కానీ టీడీపీ నేతలు కూడా ఈ పోస్టుపై ఆశలు పెట్టుకున్నారు. 2028 జూన్ 21 వరకూ పదవీ కాలం ఉండటంతో దీనిపై నేతలు ఆశలు పెట్టుకున్నారు. చంద్రబాబు వద్దకు పైరవీల కోసం వస్తున్నారు. అయితే ఇది ఇప్పటికే బీజేపీకి ఫిక్స్ అయిందన్న ప్రచారంతో నేతలు డీలా చేస్తున్నారు. త్వరలోనే రాజ్యసభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడుతుందని చెబుతున్నారు. అయితే ఈరోజు జగన్ మీడియా సమావేశంలో ఒక ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారురాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ మరికొందరు కూడా వెళ్లే అవకాశముందని అంటున్నారని అనడంతో ఇంకా ఉన్నారా? అన్న అనుమానం బయలుదేరింది. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన పోస్టు మాత్రం బీజేపీ నేతలు తమకు కావాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే ఆ పార్టీ ఎవరిని నిలబెడుతుందన్నది ఇంతవరకూ బయటకు రాలేదు. మెగాస్టార్ చిరంజీవి అని, మాజీ ముఖ్యమంత్రినల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని పలు రకాలుగా ప్రచారం జరుగుతుంది. అయితే వీరిద్దరూ కాకుండా కొత్త వారికి పార్టీని నమ్ముకుని సుదీర్ఘకాలం నుంచి ఉన్నవారికి ఇచ్చే ఛాన్స్ ఉందని కూడా తెలుస్తుంది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. బీజేపీ అగ్రనాయకత్వం ఎవరి పేరు ఖరారు చేసినా కూటమి ప్రభుత్వం దానిని కాదనే అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తుతం అవసరం ఉన్న నేపథ్యంలో టీడీపీ, జనసేనలు బీజేపీ అభిప్రాయానికి తలవంచే పరిస్థితులు ఉన్నాయి. అసలు విజయసాయిరెడ్డి రాజీనామా చేయడానికి తామే కారణమని, అందుకే తమకే ఈ స్థానం కావాలని ఇప్పటికే కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు స్పష్టం చేసింది. అయినా టీడీపీ నుంచి ఆశావహులు మాత్రం పెద్దయెత్తున పోటీ పడుతున్నారు. ఎక్కువ సమయం పదవీకాలం ఉండటంతో దేవినేని ఉమ లాంటి వాళ్లు కూడా తమ పేరును పరిశీలించాలని అధినాయకత్వాన్నికోరినట్లు తెలిసింది. అయితే ఈ పోస్టు ఎవరికి వెళుతుంది? ఎవరిని చివరకు ఎంపిక చేస్తారు? ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ గానే కనిపిస్తున్నా, బీజేపీకే దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ అధికారిక దూరమేనా...

విజయవాడ, ఫిబ్రవరి 7, ఆంధ్రప్రదేశ్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఈ ఎన్నికల కేంద్రంగా రాజకీయాలు చాలా ఆసక్తిగా మారుతున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ దూరంగా ఉంటున్నట్టు బహిరంగ ప్రకటన చేసినప్పటికీ లోకల్‌గా ఉన్న లీడర్లు మాత్రం పోటీకి సిద్ధమవుతున్నారు. స్వతంత్రులుగా బరిలో నిలిచి సత్తా చాటేందుకు ఉవ్విలూరుతున్నారు. అయితే ఇది కూటమికి మేలు చేయడానికా లేకా ఓడించడానికా అనే చర్చ ఉభయగోదావరి జిల్లాల్లో నడుస్తోంది. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఏలూరు కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం సాగుతోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెళ్లి నామినేషన్లు వేస్తున్నారు. ఇలాంటి ఔత్సాహికుల జాబితా రోజు రోజుకు పెరిగిపోతోంది. ఇప్పటికే కూటమి నుంచి టీడీపీ అభ్యర్థిగా ముమ్మిడివరం నియోజకవర్గంకు చెందిన పేరాబత్తుల రాజశేఖర్ పేరు అధిష్టానం ఖరారు చేసింది. నాలుగు నెలల నుంచి ప్రచారం దూసుకెళ్తున్నారు. వామపక్షాల నుంచి విశ్రాంత ఉపాధ్యాయుడు గిడ్ల వీరరాఘవులు పేరు వినిపిస్తోంది. వైసీపీ మాత్రం పోటీ చేయడం లేదని ప్రకటించింది. కానీ అనూహ్యంగా స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీలో ఉన్నామంటూ ముందుకొస్తున్నారు వైసీపీకి చెందిన నేతలు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఈ నియోజకవర్గం నుంచి ఇప్పటికే పది మంది అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. కూటమి నుంచి చంద్రబాబు ప్రోగ్రామింగ్ కమిటీ కన్వీనర్ పేరాబత్తుల రాజశేఖర్ పేరు ఖరారు చేశారు అయిదు జిల్లాల పరిధిలో తన ప్రచారాన్ని చేసుకుపోతున్నారు. వామపక్షాల నుంచి గిడ్ల వీరరాఘవులు ప్రచారం చేస్తున్నారు. వైసీపీకు చెందిన వారే స్వతంత్రులుగా ముందుకొచ్చి ప్రచారం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నుంచే ముగ్గురు వరకు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నట్లు ప్రకటించారు.వైసీపీకు చెందిన నేతలు స్వతంత్ర్య అభ్యర్థులుగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. అమలాపురం నియోజకర్గ జనసేన ఇంచార్జ్‌గా పని చేసి ఎన్నికలకు ముందు వైసీపీలోకి జంప్ అయిన శెట్టిబత్తుల రాజాబాబు ఉన్నారు. 5 నెలలుగా సోషల్ మీడియా వేదికగా ప్రచార కొనసాగిస్తున్నారు. పట్టభద్రులమ అభ్యున్నతికి తాను కృషి చేస్తానని గెలిపించాలంటూ ఓటర్లను కలుస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ప్రచారం జోరు పెంచారు. పి.గన్నవరం వైసీపీ నేత మంతెన రవిరాజు స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇలా ఒక్క వైసీపీకి చెందిన ఏడుగురు వ్యక్తులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. దీనిపై విమర్శలు కూడా వస్తున్నాయి. అధినాయకత్వం వద్దన్నప్పటికీ ఇలా స్వతంత్రులుగా పోటీ చేయడంపై వైసీపీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తే వారికి సపోర్ట్ చేసి టీడీపీ అభ్యర్థిని ఓడించడానికి పని చేయకుండా ఇలా చేయడం ఏంటనే ప్రశ్నించే వాళ్లు ఉన్నారు. ఇప్పుడు స్వతంత్రులుగా ఉన్న ఏడుగురు కూడా కూటమికి మంచి చేయడానికి పోటీ చేస్తున్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## గర్భిణిపై లైంగిక వేధింపులు.. కదులుతున్నట్రైన్ నుంచి తోసేసిన కామాంధుడు

కుప్పం ఫిబ్రవరి 7

; గర్భిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ కామాంధుడు.. కదులుతున్న ట్రైన్ నుంచి ఆమెను తోసేసిన దారుణ సంఘటన



తమిళనాడు రాష్ట్రంలోని కేవీ కుప్పం స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కోయంబత్తూరు, తిరుపతి ఇంటర్ సిటీ ఎక్స్?ప్రెస్ ట్రైన్?లో ఈ ఘటన జరిగింది. చిత్తూరుకు చెందిన ఓ మహిళా గర్భిణి.. ట్రైన్ లో బాత్రూమ్?కి వెళ్లిన సమయంలో హేమరాజ్ అనే వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.అయితే, సదరు మహిళ భయంతో అరుస్తున్నా.. వేధింపులకు పాల్పడ్డాడు హేమరాజ్. దీంతో ఆమె కేకలేస్తుండటంతో కదులుతున్న రైలు నుంచి తోసేశాడు. తోటి ప్రయాణికులు గమనించిన.. మహిళను కాపాడారు. అయితే, రైలు నుంచి కిందపడటంతో గర్భిణి కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. పోలీసులకు సమాచారం అందించడంతో కాట్పాడి రైల్వే పోలీసులు నిందితుడు హేమరాజ్‌ను అరెస్ట్ చేశారు. అతనిపై గతంలోనూ పలు కేసులు ఉన్నట్లు సమాచారం. పస్తుతం సదరు మహిళను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమల్లోకి రానున్న పీ4 విధానం

విజయవాడ, ఫిబ్రవరి 7, ( పేదరిక నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. పీ4 విధానం (పబ్లిక్- ప్రైవేట్- పీపుల్స్- పార్ట్నర్‌షిప్)పై విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. ఏపీలో పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు పీ-4 విధానానికి శ్రీకారం చుట్టారు. పీ-4 ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలకు, ఆర్థికంగా బలంగా ఉన్న 10 శాతం మంది స్వయం ఉపాధి పొందేలా చేయూత నందించాలని చంద్రబాబు పిలుపునిచ్చారుపీ-4లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ ఓ వీడియోను 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది టీడీపీ పార్టీ. ఇక అటు జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై టీడీపీ పార్టీ స్పందించింది. "సిట్ పడింది.. తగలబడింది"? జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై అంటూ టీడీపీ సంచలన ట్వీట్ చేసింది. ఉదయం లిక్కర్ స్కాంలో సిట్ పడింది.. రాత్రికి తాడేపల్లి ప్యాలెస్ బయట తగలబడిందంటూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది టీడీపీ. దీంతో? జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై టీడీపీ పార్టీ పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది.అందుకోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు సేకరించి, తగిన మార్పులు చేర్పులు చేసిన అనంతరం ఏపీలో పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్లానింగ్ శాఖపై సచివాయంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చంద్రబాబు చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీరందర్నీ ఒక ప్లాట్‌ఫాం కిందకు తెచ్చి రాష్ట్రంలో ఉగాది నుంచి పీ4 విధానం అమలు చేస్తామన్నారు. దాంతోపాటు ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి, వారికి సాయం చేస్తామన్నారు. అందుకు అవసరమైన డేటాను సేకరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని... అలా ఆసక్తి ఉన్న వారిని ఆహ్వానించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా పేదరిక నిర్మూలనకు పీ4 మోడల్‌ను రాష్ట్రంలో ఆవిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. ఈ సరికొత్త విధానం అమలు ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు సీఎం చంద్రబాబు. ఈ సమీక్షలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


## మోసం కేసులో సోనుసూద్‌కు కోర్టు అరెస్టు వారెంట్

లుధియానా ఫిబ్రవరి 7 ప్రముఖ నటుడు సోనుసూద్‌కు పంజాబ్ లుధియానా కోర్టు బిగ్ షాకిచ్చింది. ఓ మోసం కేసులో వాంగ్మూలం ఇవ్వడానికి రాకపోవడంతో సోనుసూద్‌కు కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. లుథియానాకు చెందిన న్యాయవాది రాజేష్ ఖాన్న తనకు మోహిత్ శర్మ అనే వ్యక్తి రూ.10 లక్షలు మోసం చేశాడని కోర్టులో కేసు వేశారు. ఈ కేసులో సోనుసూద్‌ను సాక్షిగా పేర్కొన్నారు.అయితే ఎన్నిసార్లు సమన్లు పంపినా అతను కోర్టుకు హాజరు కాకపోవడంతో కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. అరెస్ట్ వారెంట్ పై తాజాగా సోనూసుద్ స్పందించారు. సెలబ్రిటీలను టార్గెట్ చేయడం చాలా బాధాకరమని పేర్కొన్నాడు. ఫిబ్రవరి 10న పూర్తి వివరాలు వెల్లడిస్తానని.. తన అభిమానులు కంగారు పడవద్దని సోనూసుద్ తెలిపారు.

# ఇక పవన్ ఎఫెన్స్...

కాకినాడ, ఫిబ్రవరి 7,

జనసేన అధినేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం మౌనంగానే ఉంటున్నారు. గత ఏడాది జులై నెలలో మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన ఎక్కువగా తనకు కేటాయించిన శాఖలపైనే ఫోకస్ పెట్టారు. గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ వంటి విషయాలపై ఆయన సమగ్రంగా అధ్యయనం చేశారు. తన శాఖలో ఏమేం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. కూటమి కలసికట్టుగా ఉంటేనే విజయం సాధ్యమవుతుందని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందులో భాగంగానే ఏ విషయంలోనూ ఆయన జోక్యం లేదు. కొన్ని అంశాల్లో మాత్రమే ఆయన స్పందించి వదిలేసినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పాజిటివ్ గా రియాక్ట్ అయ్యారు... తొలుత తిరుమల లడ్డూపై ఆయన సనాతనధర్మం కోసం ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. విజయవాడ కనకదుర్గ గుడి మెట్లను శుభ్రంచేశారు. తిరుమల కొండను కాలినడకన ఎక్కారు. ఈ అంశం గత ప్రభుత్వంలో జరిగిన కల్తీకి వ్యతిరేకంగా ఆయన చేసింది. అయితే తర్వాత ఆయన రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టింగ్ లపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖపై అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే తాను హోం శాఖ తీసుకుంటానని హెచ్చరించారు. కించపరుస్తూ పోస్టింగ్ లు పెట్టిన వారిని పోలీసులు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని బహిరంగంగానే ఆరోపిచండంతో కూటమిలో కలకలమే రేగింది. ముఖ్యమంత్రి శాంతిభద్రతల వ్యవహారాలను చూస్తుండటంతో చంద్రబాబు ను లక్ష్యంగా చేసుకుని కామెంట్స్ చేశారని ప్రత్యర్థుల సంబరపడ్డారు. కానీ ఆ వివాదానికి చంద్రబాబు సుతిమెత్తంగా సరిదిద్దారు.. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కూడా పవన్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ బియ్యం సరఫరా అవుతున్నాయని తెలిసి అక్కడకు వెళ్లి సీజ్ ది షిప్ అని ఆదేశించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో తమ కూటమి ప్రభుత్వం ఏ మేరకు ప్రయత్నిస్తుందో చేతల్లోనే ప్రజలకు చూపించగలిగారు. వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పేదలకు అందాల్సి ఉండగా దానిని అక్రమంగా స్మగ్లర్లు విదేశాలకు తరలించడాన్ని కొంత నిలిపివేయడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత పల్నాడుకు వెళ్లి సరస్వతి భూముల వద్ద పరిశీలించి అక్కడి రైతులకు అండగా ఉంటానని చెప్పారు. తర్వాత సరస్వతి భూములను ప్రభుత్వం రద్దు చేసింది. ఇలా వరసగా ఒక్కొక్క సమస్యను పోరాడుతూ దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతుండటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు పార్టీని బలోపేతం చేయడానికి మార్చి నెల నుంచి ఇక పర్యటనలు చేపట్టాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని తెలిసింది. మార్చి నెలలో జనసేన ప్లీనరీ పిఠాపురంలో నిర్వహించాలని



నిర్ణయించారు. ఈ ప్లీనరీ ముగిసిన తర్వాత పవన్ కల్యాణ్ పర్యటన రోడ్ మ్యాప్ ను రూపొందించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమకుపట్టులేని ప్రాంతాల్లో అంటే రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనే ఎక్కువగా పర్యటనలు చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు సమాచారం.అక్కడ తిరిగి వైసీపీ అక్కడ బలోపేతం కాకుండా ముందుగానే అక్కడ జనసేనను పటిష్టం చేయాలన్నఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పల్నాడు ఫిబ్రవరి 7,

నకరికల్లు – అద్దంకి నార్కెట్ పల్లి రహదారిపై శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో పాత కంప్యూటర్ల సామానులతో హైదరాబాద్ వైపు వెళుతున్న ఓ లారీ ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరిని స్థానిక వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న నకరికల్లు ఎస్సై సురేష్ విచారణ ప్రారంభించారు. ఈ ప్రమాదం లో మరణించిన వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ మస్తాన్ గా పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం

## వివాహితను కాపాడిన పోలీసులు

హైదరాబాద్ ఫిబ్రవరి 7,

ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిన వివాహితను కాపాడిన పోలీసులు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ పిఎస్ కానిస్టేబుల్ రాజు మరియు తరుణ్ తెలిపిన వివరాల ప్రకారం... బాలాపూర్ గ్రామంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడుతుందని డయల్ 100 కు ఫోన్ రావడంతో వెంటనే స్పందించిన కానిస్టేబుల్ రాజు, తరుణ్ లు సంఘటన స్థలానికి చేరుకుని బీరువా మెడకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న మహిళను కాపాడారు

## విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి

అమరావతి ఫిబ్రవరి 7

వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడినని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్



జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎవరికి ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదని అన్నారు. నాలో ఏమాత్రం భయం లేదని, భయం లేసందునే ఎంపీ, పార్టీ పదవులనే వదులుకున్నానని తెలియజేశారు. అలాగే వీటితో పాటు రాజకీయాలను కూడా వదులుకున్నాని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే.. లగచర్లలో ఉద్రిక్తత

వికారాబాద్ ఫిబ్రవరి 7

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారులు భూసర్వే నిర్వహించారు. లగచర్లలో 200 మంది పోలీసులతో



బందోబస్తుతో భూసర్వే చేపట్టారు. భూసర్వే చేయొద్దని రోటీబాండ తండాలో గ్రామస్తులు, స్థానికులు నిరసన తెలిపారు. నవంబర్ 11న లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణపై రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై అక్కడి రైతులు, ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసులో గ్రామస్తులను అరెస్టు చేసిన విషయం విధితమే.

## బీసీ గురుకుల బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెంపాల్వంచ మహత్మ జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల విద్యాలయం ను గురువారం రాత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆమె తరగతి గదులకు ప్రవేశించి స్టడీ అవర్ లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉపయోగించుకునే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పరిశుభ్రమైన తాగునీటిని, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

## మూడు పథకాలకు డేట్ ఫిక్స్....

నెల్లూరు, ఫిబ్రవరి 7, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు అవుతుంది. దీంతో త్వరలో మూడు పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం రెడీ అయింది. వరసగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధమయింది. ముఖ్యమైన పథకాలను గ్రౌండ్ చేయబోతున్నట్లు మంత్రి వర్గసమావేశంలో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఖజానా ఖాళీ కావడంతో వెంటనే కొన్నిపథకాలను అమలు చేయలేకపోయామని చంద్రబాబు వివరించారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పింఛను మొత్తాన్ని అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే నాలుగు వేలరూపాయలను అందించడం ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు.మరో ముఖ్యమైన మూడు పథకాలను గ్రౌండ్ చేయడానికి రెడీ అవుతున్నామని కూడా చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం నిధులను వచ్చే జూన్ నెల నుంచి ప్రారంభించనున్నారు. విద్యాసంవత్సరం వేసవి సెలవుల అనంతరం ఒక్కొక్కరికీ పదిహేను వేలరూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నప్పటికీ అందరికీ ఈ పథకం అమలుచేస్తామని మాట ఇవ్వడంతో అందరికీ ఇవ్వాలని నిర్ణయించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఎంపిక చేయాలని, అనర్హులు ఎవరూ ఇందులో ఉండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కోరారు. ప్రజాధనం వృధా కాకూడదన్న అభిప్రాయంతోనే అనర్హులను పథకాల నుంచి తొలగించాలని ఆయన తెలిపారు.ఇక మరో ముఖ్యమైనది రైతులకు అన్నదాత సుఖీభవ కూడా పథకాన్ని కూడా మే నెల నుంచి అమలు చేయనున్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా రైతుల ఖాతాల్లో ఇరవై వేల రూపాయల నగదును జమ చేయాలని భావిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే ఈ సాయంతో రైతులు విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేస్తారని, అందుకే వారికి అవసరమైన సమయంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి విధివిధానాలను కూడా ఖరారుచేయాలని సంబంధిత శాఖ అధికారులను ,మంత్రిని ఆదేశించారు. ఇక మూడో పథకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఉచిత బస్సు పథకం పకడ్బందీగా అమలుచేయాలని, ఎవరికీ నష్టం కలగకుండా దానిని అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసాను ఇవ్వాలనికూడా చంద్రబాబు నిర్ణయించారు.

జగన్ ఫైర్..

బాబు షూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ అని ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కడం పెద్ద పనా? ముసలావిడ బటన్ నొక్కుతుందని చెప్పిన చంద్రబాబు దానిని నొక్కలేకపోతున్నారన్నారు. బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారంటీ అన్న రీతిలో తయారైందన్నారు. రొటీన్ గా కథలు చెప్పడమే తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీలకు గ్యారంటీ అంటూ ఇంటింటికీ బాండ్లను కూడా పంపించారని ఎద్దేవా చేశారు. అమలు చేయలేకపోతే చొక్కాలు పట్టుకుని నిలదీయమన్న కూటమి నేతలను ఇప్పుడు ఏం చేయాలని జగన్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలి? అని జగన్ నిలదీశారు.80,820 కోట్ల రూపాయలు ఈ తొమ్మిది నెలల్లోనే ఈ ప్రభుత్వం చేసిందన్నారు. అమరావతి పేరుతో మరో యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉందని జగన్ అన్నారు. చేసిన అప్పులు, చేయబోయిన అప్పులు, మార్క్ ఫెడ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా ఎనిమిది వేల కోట్ల రూపాయలు అన్నీ కలిపితే లక్షా నలభై వేలకోట్ల రూపాయలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లేదని, తాము గతంలో ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేదని జగన్ అన్నారు. అమ్మవొడి పాయె.. వసతి దీవెన పాయె.. ఫీజు రీఎంబర్స్ మెంట్ పాయె.. అంటూ జగన్ ఎద్దేవా చేశారు. వాహనమిత్ర, నేతన్నల నేస్తం, కాపు నేస్తం, లా నేస్తం వంటి గత పథకాలన్నీ ఆపేశారని జగన్ మండిపడ్డారు. మరి 1,40 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని జగన్ ప్రశ్నించారు.వాలంటీర్లను ఎలా మోసం చేశారో.. ప్రభుత్వ ఉద్యోగులను కూడా అలాగే మోసం చేస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. పదిహేడు మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించాలని ఈ ప్రభుత్వం సిద్ధమయిందన్నారు. పేదలకు ఉచిత వైద్యం కూడా అందించే వాటిని ప్రయివేటు పరంచేస్తుందని జగన్ అన్నారు. తమ హయాంలో పోర్టులను నిర్మించామని చెప్పారు. తొమ్మిదినెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతం ఎప్పుడు ఇచ్చారో చెప్పాలంటూ జగన్ అన్నారు. సంపద సృష్టించడమంటే తన వారి ఆస్తులను పెంచుకోవడమే నని జగన్ మండి పడ్డారు. రాష్ట్రానికి ఆదాయం లేకపోగా, ఇసుక ధర డబల్ అయిందన్నారు. చంద్రబాబు నాయుడు జేబులో సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఆదాయం ఆవిరి అయిందన్నారు.

## మళ్లీ టీడీపీ గూటికి డొక్కా

గుంటూరు, ఫిబ్రవరి 7

మొన్నటి వరకు వైసీపీలో కొనసాగారు ఆ నేత. ఇటీవల పార్టీకి రాజీనామా అంటూ బయటకు వచ్చారు. త్వరలో టీడీపీలో చేరేందుకు ఆ నేత అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. తనకు పార్టీ అధినేత హామీ ఇచ్చారని, తన కోరిక నెరవేరబోతోందని కూడ ఆ నేత చెప్పేస్తున్నారు. అయితే తాజాగా జగన్ చేసిన 2.ఓ కామెంట్స్ పై ఆ నేత భగ్గుమన్నారు.గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ రాజకీయ ముఖచిత్రం లో సుపరిచితులే. ఇటీవల వైసీపీకి రాం రాం చెప్పిన మాణిక్య వరప్రసాద్ ఛాన్స్ దొరికినప్పుడల్లా.. జగన్ పై సీరియస్ కామెంట్స్ చేస్తున్నారు. జగన్ గురించి సంచలన కామెంట్స్ చేశారు ఆయన. డొక్కా మాట్లాడుతూ ... ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముగింపు పలకడం తనకు సంతోషంగా ఉందన్నారు.వర్గీకరణ అనుకూలంగా



సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలిపిన డొక్కా మాణిక్య వరప్రసాద్, వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వెనుకబడిన పంబా, నేతగాని కుటుంబాలను మొదటి వరుసలో ఉంచాలని సూచించారు. అలాగే వర్గీకరణ విషయంలో మాదిగలు 75 సంవత్సరాలుగా ఎన్నో పోరాటలు చేశారని, అందుకు ఎన్నో కష్టాలను కూడా అనుభవించారన్నారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేసిన పోరాటాల ఫలితాలను, త్వరలోనే మాదిగలు అనుభవించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా మంద కృష్ణ మాదిగను.. దళితుల అంబేద్కర్ గా ఆయన అభివర్ణించారు.ఇక వైసీపీ, మాజీ సీఎం జగన్ లక్ష్యంగా మాజీ మంత్రి సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా తెలిపిన మాణిక్య వరప్రసాద్, దళితులను సర్వనాశనం చేసి పథకాలను ఇవ్వకుండా వారి జీవితాలలో హోలీ విస్తరి మిగిల్చిన ఘనుడు జగన్ అంటూ విమర్శించారు. లండన్ నుండి వచ్చిన తర్వాత జగన్ కు మతిభ్రమించిందని, 2.ఓ అంటూ పిచ్చిపిచ్చిగా

## రాజధాని పనులకు షార్ట్ బ్రేక్

గుంటూరు, ఫిబ్రవరి 7, ( అమరావతి పనులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. సీఆర్డీఏ అధికారులు ఈసీకి లేఖ రాయగా.. ఎన్నికలు పూర్తయ్యాకే టెండర్లు ఫైనలైజ్ చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.రాజధాని అమరావతి నిర్మాణ పనులకు కేంద్ర ఎన్నికల సంఘం క్లియరెన్స్ ఇచ్చింది. రాజధాని పనులకు టెండర్లు



పిలిచేందుకు ఈసీ అనుమతి ఇచ్చింది. కానీ.. ఎన్నికలు పూర్తయ్యాకే టెండర్లు ఫైనలైజ్ చేయాలని స్పష్టం చేసింది. ఎమ్మెల్సీ కోడ్ నుంచి రాజధాని టెండర్ల ప్రక్రియకు.. మినహాయింపు ఇవ్వాలని ఈసీకి సీఆర్డీఏ కమిషనర్ లేఖ రాశారు. దీనిపై ఈసీ సానుకూలంగా స్పందించింది.ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పనులకు సీఆర్డీఏ, ఏడీసీఎల్ గత నెలలో పెద్ద ఎత్తున బిడ్లు ఆహ్వానించాయి. వీటిలో చాలా పనులకు గడువు ముగిసింది. మరికొన్నింటిని 7వ తేదీన తెరవాల్సి ఉంది. బిడ్లను తెరిచి ఖరారు చేసే దశలో.. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి.. షెడ్యూల్ వెలువడింది. దీంతో టెండర్ల ఖరారు, కొత్తవి పిలిచే ప్రక్రియకు బ్రేక్ పడింది. ఫిబ్రవరిలోనే కాంట్రాక్టర్లను ఖరారు చేసి.. పనులు ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. వచ్చేనెల 3వ తేదీ వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం ఇప్పుడు సమస్యగా మారింది. దీంతో పనుల ప్రాధాన్యత దృష్ట్యా టెండర్ల ప్రక్రియకు అడ్డంకులు లేకుండా చూడాలని.. సీఆర్డీఏ అధికారులు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కేవలం పట్టభద్రులకు సంబంధించిన ఎన్నికలు అయినందున.. నియమాలు సడలించాలని విజ్ఞప్తి చేయగా.. ఈసీ మినహాయింపు ఇచ్చింది.తాము రాసిన లేఖ పట్ల కేంద్ర ఎన్నికల సంఘం అనుకూల నిర్ణయం తీసుకోవడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో రూ.40 వేల కోట్లకు సంబంధిన పనులను దశల వారీగా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి కూడా టెండర్లు పిలిచేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలో ఏపీ అసెంబ్లీ, సచివాలయం, ఐకానిక్ టవర్ల బిడ్లు తెరవనున్నారు.రాజధాని అమరావతిలో వివిధ జోన్లు ఉన్నాయి. ఈ జోన్లలోని లేఅవుట్లలో రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైన్లు, ఇంటర్నెట్ తీగలు వేసేందుకు డక్ట్ నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్ వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇవే కాకుండా.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస భవనాల్లో విద్యుత్, ప్లంబింగ్, సెక్యూరిటీ, అగ్నిమాపక వ్యవస్థ వంటి పనులు చేపట్టనున్నారు.మిగిలిపోయిన వరద నియంత్రణ పనులు, రోడ్లు, సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల బాటల అభివృద్ధి, వీధి దీపాలు అమర్చడం వంటి పనులకు సంబంధించి.. మొత్తం రూ. 14,185 కోట్లతో టెండర్లు పిలిచారు. ఇందులో సీఆర్డీఏవి రూ.8,477.30 కోట్లు కాగా.. ఏడీసీఎల్‌వి రూ.6,397 కోట్లు. పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అటు త్వరలోనే ప్రపంచ బ్యాంక్, ఏడీబీ నుంచి తొలి విడద రుణం అందనుందని అధికారులు చెబుతున్నారు.

## గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్టు

కాకినాడకాకినాడ పోలీసులు 360 కేజీల గంజాయితో కేరళ కు చెందిన వ్యక్తితోను సమా ఇద్దరిని అరెస్ట్ చేసారు. ఒక ఐషర్ వ్యాన్ , ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, ఒక మోటార్ సైకిల్, క సెల్ ఫోన్ మొత్తం 26,79,750/- విలువ గల సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయిని ఏజెన్సీ ప్రాంతం నుండి కేరళకు తరలిస్తుండగా రాజపురం జంక్షన్ వద్ద గండేపల్లి పోలీసులు స్వాదినం చేసుకున్నారు. ఈ కేసు లో రాజమండ్రికి చెందిన ఒక కీలక సూత్రదారి, ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని సేకరించి కేరళ లో ఏర్పాటుకలం లో ఉన్న వేరే వ్యక్తికి పంపించుటకు తమిళనాడుకు చెందిన ఇంకొక వ్యక్తి తో కలిసి పంపుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

## హన్మకొండ ఆర్టీయే నివాసాలపై ఏసీబీ దాడులు

హైదరాబాద్ హనుమకొండ ఉప రవాణా శాఖ అధికారి పుప్పాల శ్రీనివాస్ నివాసాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని ఆరోపణ తో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. హైదరాబాద్ మాదాపూర్ లోని అతని ఇంట్లో సోదాలు. జగిత్యాల లోని బంధువుల ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. పుప్పాల శ్రీనివాస్ ఇంతకుముందే వీఆరెస్ కు దరఖాస్తు పెట్టుకున్నారు. అయితే ప్రభుత్వం నిరాకరించింది.

## డ్వాక్రా సంఘాల్లా పురుషులకూ పొదుపు సంఘాలు..

విశాఖపట్టణం, ఫిబ్రవరి 7 మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారు. తద్వారా మహిళలకు ఎంతో మేలు జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారినా డ్వాక్రా సంఘాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఇదే తరహాలో పురుషులకూ స్వయం ఉపాధి అందగా నిలవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పురుషులకూ పొదుపు సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విజయవాడ, విశాఖపట్టణంలో మూడు వేల సంఘాలను ప్రయోగాత్మకంగా ఈ ఏడాది ఏప్రిల్ లో ప్రారంభించనున్నారు. అయితే, గత నెలలో వెయ్యి సంఘాలు ఏర్పాటు కాగా.. మార్చి నెలాఖరు నాటికి మరో రెండువేల సంఘాలు ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నారు.పురుషుల్లో పొదుపు అలవాటు చేయించాలన్న ఉద్దేశంతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అసంఘటిత కార్మికుల ఆర్థిక, సామాజికాభివృద్ధి కోసం దీనిని రూపొందిస్తున్నారు. జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్ యూఎల్ఎం) 2.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 25నగరాల్లో పురుషులతో పొదుపు సంఘాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా ఏపీలో విజయవాడ, విశాఖపట్టణంలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.. గ్రామాల నుంచి నగరాలకు ఉపాధి కోసం తరలివస్తున్న కూలీలకు ఆర్థికంగా భరోసా కల్పించడమే. సంఘాల ఏర్పాటు ద్వారా పురుషుల్లో పొదుపు అలవాటు చేయించడంతోపాటు బ్యాంకుల నుంచి రుణాలిప్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు కేంద్రం ఈ కార్యక్రమాన్ని అమలు చేయనుంది.భవన నిర్మాణ పనులపై ఆధారపడే కార్మికులు, జొమాటో వంటి సంస్థల తరపున ఆహారం, కూరగాయలు, నిత్యావసర సరఫరా చేసే గిగ్ కార్మికులు, ఆటో, రిక్షా, తోపుడుబళ్ల కార్మికులు, వృద్ధులు, పిల్లల సంరక్షణ కేంద్రాల్లో, ఇళ్లలో పనిచేసేవారు. వీధుల్లో చెత్త సేకరించే కార్మికులు పురుషుల పొదుపు సంఘాల్లో చేరేందుకు అర్హులు. ఒక్కో సంఘానికి గరిష్ఠంగా ఐదుగురు సభ్యులు ఉంటారు. ప్రతినెలా సమావేశమై ఒక్కో సభ్యుడు కనిష్ఠంగా రూ.100 చొప్పున పొదుపు చేయాల్సి ఉంటుంది. తొలిదశలో పురుషుల పొదుపు సంఘాలకు సంబంధించి 2841 గ్రూపులను నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల నుంచి సైతం అనూహ్య స్పందన లభిస్తోంది. నెల రోజుల్లోనే 1028 పురుషుల సంఘాలు ఏర్పడడంతో, మార్చి 31 నాటికి తమ టార్గెట్ ను పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ప్రధానంగా పురుషుల పొదుపు సంఘాల ద్వారా రోజువారి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.అయితే పురుషుల పొదుపు సంఘాలలో ఎవరైనా చేరేందుకు కొన్ని నిబంధనలను ప్రభుత్వం ప్రకటించింది. 18 నుండి 60 ఏళ్ల మధ్యగల వయసు గలవారు అర్హులని, ఐదుగురు పురుషులు కలిసి ఒక గ్రూపుగా ఏర్పాటు కావచ్చు. అలాగే గ్రూప్లో సభ్యుడిగా చేరే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ప్రతినెలా కనీసం రూ. 100 నుండి రూ. 1000 వరకు పొదుపు చేసే అవకాశం ఈ సంఘానికి కలుగుతుంది. ఆరు నెలల తర్వాత రివాల్వింగ్ ఫండ్ కింద ప్రభుత్వం.. రూ. 25 వేలు అందజేయనుంది. ఆసక్తి కలిగిన పురుషులు స్థానిక మెప్మా కార్యాలయ సిబ్బందిని సంప్రదిస్తే చాలు పురుషుల పొదుపు సంఘం (గ్రూపు ఏర్పాటు చేస్తారు. మరెందుకు ఆలస్యం.. పొదుపు సంఘంలో చేరండి.. ఆర్థికంగా బలోపేతం కండి.మూడు నెలల తర్వాత పొదుపు మొత్తంపై అరు రెట్లు లేదా రూ. 1.50 లక్షల రుణాన్ని బ్యాంకుల ద్వారా అందిస్తారు. సభ్యులు సకాలంలో బ్యాంకు రుణం తిరిగి చెల్లించడం ద్వారా అదనపు రుణాన్ని కూడా పొందొచ్చు.దేశ వ్యాప్తంగా 25 నగరాల్లో కేంద్రం పురుషుల పొదుపు సంఘాల కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ఈ ఏడాది అమలు చేయనుంది. ఇందులో ఏపీ నుంచి విజయవాడ, విశాఖ పట్టణాలు ఉన్నాయి. అయితే, దశల వారీగా ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రెండో దశలో.. విశాఖపట్టణం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు జిల్లాల్లో సంఘాలు ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. అయితే, సంఘాల ఏర్పాటులో భాగంగా కార్మికుల గుర్తింపుకోసం ఆయా జిల్లాల్లో త్వరలో సర్వే నిర్వహించనున్నట్లు మెప్మా అధికారులు తెలిపారు.

# రన్ రాజా రన్...

ముంబై, ఫిబ్రవరి 7,

బంగారం ధర రన్ రాజా రన్ అంటూ పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఏకంగా 8 వేలు పెరిగింది. 24క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర ఇవాళ 86 వేలు దాటింది. ఈ దూకుడు ఇంతటితో ఆగుతుందా? లక్ష మార్క్‌ను టచ్ చేస్తుందా? అసలే మాఘమాసం.. తెలుగురాష్ట్రాల్లో మార్చి 26 వరకు లక్షలాది వివాహాలు జరగనున్నాయి. ఈ క్రమంలో పెరిగిపోతున్న బంగారం ధరలు చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారుఅమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. దీంతో దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఇదే సమయంలో దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ముందు ముందు 10 గ్రాముల బంగారం ధర లక్ష దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంటుంది. కొన్ని రాష్ట్రాల్లో అయితే లక్ష 10 వేల రూపాయలకు చేరువలో ఉంది.బడ్జెట్‌కు ముందు నుంచే బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

## పెన్షనర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విశ్రాంత ఉద్యోగులు సంఘం.


భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 7,

భద్రాచలం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు పెన్షనర్స్ కు సంబందించి న నెలవారీ భత్యం రావటానికి విశేష కృషి కల్పి ప్రభుత్వాలను ఒప్పించి పెన్షన్ మంజూరి చేయించిన ఘనత డి.ఎస్.నఖారాకి దక్కుతుంది. ఈ సందర్భనీగా అతనికి విశ్రాంత ఉద్యోగులు అందరూ వారి సేవలను గుర్తుచేసుకుని పెన్షన్ ర్స్ డే గా జరుపుకొని వారి సేవలను కొనియాడారు. ఇందులో భాగం గా సీనియర్ విశ్రాంత ఉద్యోగులు 18 మంది ని శాలువలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమ నిర్వహణ గురించి విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు భూషణ్ రావు మాట్లాడుతూ నకారా చిత్రానికి పూలమాలతో సత్కరించి సంఘం చేస్తున్న విశిష్ట సేవలు కంటి ఆపరేషన్స్ , అర్తో సేవలు, అన్నదానం, లైఫ్ సర్టిఫికెట్ కాంప్స్, పేదలకు ఆర్థిక సహాయం, యితర కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వెంకన్న,సెక్రటరీ, హనుమనీత్ రావు, తిప్పన సిద్దులు, లయన్ డాక్టర్. గోళ్ల భూపతి రావు, రాష్ట్ర భాద్యులు శరత్, డాక్టర్. విజయా రావు, జిల్లా అధ్యక్షులు జాన్ వెస్లి, అనందకుమార్ , ప్రసాద్ విష్ణు రావు ఏ టీ వో, మాణిక్య కుమారి, తులసీదాస్, ప్రజా నాయకులు వెంకట రెడ్డి, ఐ.రమాకాంత్ ఇతరులు పాల్గొన్నారు.

## కులగణనలో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలి : మంత్రి పొన్నం

హైదరాబాద్ ఫిబ్రవరి 7

కులగణనలో ఏ తప్పుల లేవని, ఏవైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, సబ్‌ప్లాన్, పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్‌లో పొన్నం మీడియాతో మాట్లాడారు. కులగణన భారత దేశం మొత్తం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటామా? అని ప్రశ్నించారు.స్వాతంత్ర్యం



వచ్చినప్పటి నుంచి కులగణన చేయాలనే డిమాండ్ ఉందని, ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా పూర్తి చేసిందని పొన్నం కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఇష్టపూర్వకంగా సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనలేదని, అవహేళన మాత్రం చేశారని ధ్వజమెత్తారు. సర్వేలో పాల్గొన్న వాళ్లకే మాత్రమే కులగణనపై మాట్లాడే అవకాశం ఉంటుందని చురకలంటించారు. బిఆర్ఎస్ నేతలు వెనుకబడిన వర్గాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన చేయడంలేదని మోడీ ప్రభుత్వం అఫిడవిట్ ఇచ్చిందని, బిజెపి పార్టీ ఫ్యూడలిస్టిక్ పార్టీ అని పొన్నం ధ్వజమెత్తారు.

# మోడీ దెబ్బకు అల్లాడుతున్న మాల్దీవులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7, ( తగ్గిన భారత పర్యాటకులు.. దారుణంగా మాల్దీవులు పరిస్థితి.. ఈ ఏడాది కొత్త లక్ష్యాలతో ముందుకు..!




గతేడాది భారత్‌తో దౌత్యపరమైన వివాదానికి తెరలేపిన మాల్దీవులకు పర్యాటకంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత్ నుంచి ఆదేశానికి వెళ్లే పార్యటకులు చాలా వరకు తగ్గిపోయారు. థాయిలాండ్, శ్రీలంకతోపాటు దేశంలోని లక్ష్యద్వీప్, చెన్నై, గోవాలకు వెళ్తున్నారు. దీంతో మాల్దీవులకు పర్యాటక ఆదాయం భారీగా తగ్గిపోయింది.భారత్ దెబ్బ కొడితే మామూలుగా ఉండదు. స్నేహంగా ఉంటే.. ఎంత పెద్ద సాయానికైనా వెనుకాడదు. కానీ, మోసం చేయాలని చూస్తే మాత్రం ఆ దేశాలను వదిలి పెట్టదు. గతంలో పాకిస్తాన్ కూడా భారత్‌తో స్నేహం చేసినట్లు చేసి.. ఉగ్రవాదుల చొచబాట్లను ప్రోత్సహించింది. సైనిక స్థావరాలపై దాడలు చేయించింది. దీంతో కేంద్రం సర్జికల స్ట్రైక్స్‌తోపాటు, పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో పాకిస్తాన్‌తోపాటు అది ప్రోత్సహించే ఉగ్రవాద సంస్థలు ఇబ్బంది పడ్డాయి. ఇక ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింద. అప్పులపైనే ఆధార పడాల్సిన పరిస్థితి. ఇక గతేడాది మాల్దీవులు కూడా చైనా అండ చూసుకుని భారత్‌తో దౌత్యపరమైన వివాదానికి తెరలేపింది. ఆ దేశంలోని సైనికులను పంపించింది. ఇక ఆ దేశ మంత్రులు అయితే ప్రధాని మోదీపై విమర?శలు చేశారు. దీంతో మోదీ.. మాల్దీవులను గట్టి దెబ్బ కొట్టారు. ఆయన స్వయంగా లక్ష్యద్వీప్‌కు వెళి.. భారత పర్యాలకులు లక్ష్య ద్వీప్‌కు రావాలని పిలుపు నిచ్చారు. మోదీ ప్రకటనను మల్దీవుల మంత్రులు ఎద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు చేశారు. దీంతోపాటు భారత్‌తో పనిలేదు అన్నట్లు వ్యవహరించారు మహ్మద్ మెయిజ్జుమోదీ కొట్టిన దెబ్బకు మల్దీవులు వెళ్లే భారత పర్యాటకులు గణనీయంగా తగ్గిపోయారు. 2023 వరకు మాల్దీవులకు వెళ్లే పర్యాటకుల్లో భారత్ మొదటి స్థానంలో ఉండేది. దౌత్య వివాదం నేపథ్యంలో ఆ దేశానికి వెళ్లేవారు తగ్గిపోయారు. దీంతో 2024లో మాల్దీవులకు వెళ్లే పార్యటకుల దేశాల్లో భారత్ ఆరో స్థానానికి చేరింది. దీంతో ఆ దేశానికి ఆర్థిక ఇబ?బందులు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితిలో మాల్దీవులు అధ్యక్షుడు మొయిజ్జు దిద్దుబాటు చర్యలు చేపట్టారు.2025లో భారత్ నుంచి 3 లక్షల మంది మాల్దీవులకు వచ్చేలా ఆ దేశం చర్యలు చేపట్టింది. ఈమేరకు లక్ష్యం నిర్దేశించుకుంది. ఈమేరకు భారతీయులను ఆకర్షించే చర్యలు చేపడుతోంది. భారత్‌లో నెలవారీ కార్యక్రమాలు నిర్వహించాలని చూస్తోంది. ఈమేరకు మాల్దీవులు మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్?స కార్పొరేషన్ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం ద్వారా పర్యాటకులు వస్తారని భావిస్తోంది. మొదటిసారి వీడియో ప్రకటనలు ఇవ్వడంతోపాటు బ్రాండ్ అంబాసిడర్‌ను నియమించాలని భావిస్తోంది. సమ్మర్ క్రికెట్ క్యాంపులకు ప్లాన్ చేస్తోంది.భారత్ నుంచి మాల్దీవులకు భారత్ నుంచి వీలైనంత ఎక్కువ మంది పర్యాటకులను తీసుకెళ్లేందుకు విమానయాన సంస్థలతో ఒప్పందం చేసుకుంటోంది. ఈ క్రమంలో కొత్తగా చెన్నై, పూణె, కోల్‌కతా తదితర నగరాల నుంచి విమన సర్వీస్‌లు నడుపనుంది. ఎలాగైనా గతేడాది కోల్పోయిన ఆదాయాన్ని ఈ ఏడాది పొందాలని భావిస్తోంది.మాల్దీవులకు ఈ పరిస్థితి రావడానికి ప్రధాన కారణం నరేంద్రమోదీనే. గతేడాది ప్రారంభంలో లక్ష్యద్వీప్‌ను సందర్శించారు. సాహసాలు చేయాలనుకునేవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీంతో మాల్దీవుల మంత్రులు మడిపడ్డారు. అక్కసు వెళ్లగక్కారు. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేక మంది భారతీయులు మాల్దీవుల టూర్ రద్దు చేసుకున్నారు. దీంతో 2023లో 2.09 లక్షలుగా ఉన్న భారత పర్యాటకులు 2024లో 1.30 లక్షలకు పడిపోయారు. ఈ క్రమంలో మెయిజ్జు భారత్‌లో పర్యటించారు. ఇరు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. దీంతో పరిస్థితులు ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్నాయి.

# ఒక్కొక్కరి ఒక్కో కథ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 ఇండియా చేరుకున్న ఈ వలసదారుల జీవితాలు ఛిద్రమయ్యాయి. అమెరికా కలలు కంటూ, తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకుని అక్కడికి వెళ్లిన వీరి ఆశలు అడియాశలయ్యాయి. భవిష్యత్తు అంతా అస్పష్టంగా మారిపోయింది. ఈ క్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మించిన ఏజెంట్‌కు రూ. 42 లక్షలు ఇచ్చి హర్వీందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయన పంజాబ్‌లోని హోషియాపుర్‌కు చెందిన తహ్లీ గ్రామం నివాసి. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో, ఢిల్లీ నుంచి ఖతర్, అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి, నానాయాతన పడుతూ అమెరికా చేరుకున్నాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలుపెట్టాడో అక్కడికే తిరిగి వచ్చి నిల్చున్నాడు.హర్వీందర్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. "ఎలాగోలా బ్రెజిల్ చేరితే, తర్వాత పెరూలో విమానం ఎక్కిస్తామని చెప్పారు. కానీ అలాంటి ఏర్పాటు ఏదీ చేయలేదు. తర్వాత ట్యాక్సీల్లో కొలంబియా, పనామా తీసుకెళ్లారు. అక్కడి నుంచి నౌక ఎక్కిస్తామన్నారు. అదీ లేదు. రెండు రోజుల పాటు అక్రమ మార్గంలో ప్రయాణించాం. తర్వాత పర్వతమార్గంలో ముందుకెళ్లాం. మెక్సికో సరిహద్దుకు వెళ్లడం కోసం మమ్మల్నందరినీ ఒక చిన్న బోటులో కుక్కేశారు. అందులో నాలుగు గంటలు ప్రయాణించిన తర్వాత బోటు తిరగబడింది. దానివల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పనామా అడవిలో మరొకరు చనిపోయారు" అని విలపించాడు.దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నాడు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లాడు. "ఎవరైనా గాయపడితే, వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా, జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయాణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలా అక్రమ మార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నాను" అని సుఖ్‌పాల్ ఆవేదన వ్యక్తం చేశాడు.భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా నుంచి తిరిగి పంపిన వారిలో 33 మంది హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. పంజాబ్ మంత్రి కుల్దీప్ వలసదారులతో మాట్లాడి, వారికి ఎలాంటి కేసులు లేకుండా స్వస్థలాలకు పంపిస్తామని భరోసా ఇచ్చారు. అక్రమ వలసదారులను అమృత్‌సర్ పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు.అమెరికా హోంలాండ్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లెక్కల ప్రకారం, 20,407 మంది భారతీయులకు సరైన పత్రాలు లేవని గుర్తించి, 17,940 మందిని స్వదేశానికి పంపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా.. రానున్న రోజుల్లో మరిన్ని భారతీయులు అమెరికా నుంచి తిరిగి రావడం సాధ్యమే.

# 2025లోనేనా జనాభా లెక్కలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7, దేశంలో జనగణన ఈ ఏడాది కూడా నిర్వహించకపోవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. బడ్జెట్ లో జనాభా లెక్కల నిర్వహణకు సంబంధించి అరకొర కేటాయింపులే చేయడంతో ఈ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బడ్జెట్‌లో జనగణన కోసం పరిమిత కేటాయింపులు ఉండటమే ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనగణన, జాతీయ జనాభా పట్టిక -ఎన్‌పీఆర్ ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.574.80 కోట్లు మాత్రమే కేటాయించింది.నిజానికి 2021లోనే జనగణన నిర్వహించాల్సి ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా ప్రతీ 10 ఏళ్లకు ఒకసారి దేశంలో జనాభా లెక్కలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే 2021-2022 బడ్జెట్‌లోనే జనగణన కోసం కేంద్ర ప్రభుత్వం రూ.3,768 కోట్లను ప్రతిపాదించింది. అయితే అప్పుడు దేశంలో కరోనా మహమ్మారి భయాలు ఉండటంతో జనాభా లెక్కలు నిర్వహించడం వీలు కాలేదు. ఆ తర్వాత 2023-24 బడ్జెట్‌లో జనాభా లెక్కల కోసం కేవలం రూ.578.29 కోట్లు మాత్రమే నరేంద్ర మోదీ సర్కార్ కేటాయించింది. అయినా దేశంలో లోక్‌సభ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో జనగణన వాయిదా పడింది.2024-2025లో ఈ మొత్తాన్ని కాస్త పెంచి.. రూ.1,309.46 కోట్లు కేటాయించారు. కానీ ఈసారి 2025-2026 బడ్జెట్‌లో దాన్ని సగానికి పైగా తగ్గింది. రూ.8,754.23 కోట్లతో జనగణన.. రూ.3,941.35 కోట్లతో ఎన్‌పీఆర్‌ను ఆధునీకరించేందుకు ఉద్దేశించిన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ 2019 డిసెంబరు 24వ తేదీన ఆమోదముద్ర వేసింది. సాధారణంగా ముందు అనుకున్న ప్రకారం.. 2020 ఏప్రిల్ 1వ



తేదీ నుంచి సెప్టెంబరు 30వ తేదీ మధ్య దేశంలో జనాభా లెక్కింపు ప్రక్రియ జరగాల్సి ఉండగా.. కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అప్పటినుంచి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. ప్రతీ ఏడాది వాయిదా వేసుకుంటూ వస్తూనే ఉంది.గతేడాది ఏప్రిల్ నెలలో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలిచినట్లు ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అయితే జనాభా పరంగా చూస్తే దీనికి కచ్చితమైన లెక్కలు లేవు. వేర్వేరు పథకాలకు సంబంధించి 2011 నాటి గణాంకాల ఆధారంగానే లక్ష్యాలు, వ్యయ అంచనాలు ఇప్పటికీ రూపొందిస్తున్నారు. 2020లో నిర్వహించాల్సిన ఈ జనాభా లెక్కలు ఇప్పటికే 5 ఏళ్లు వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే 9 ఏళ్ల వ్యవధిలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ లెక్కలు కూడా వెల్లడించింది. అయితే సరైన గణాంకాలు లేకుండా నీతి ఆయోగ్ ఈ ప్రకటన చేయడంపై దేశంలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. మరోవైపు.. దేశంలో జనగణన పూర్తి అయి లెక్క తేలే వరకు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కూడా ఆగాల్సిన పరిస్థితి నెలకొంది.

## కాకినాడ సుబ్బయ్య గారి హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

కాకినాడ ఫిబ్రవరి 7,

ప్రముఖ సుబ్బయ్య గ్రూపుకు చెందిన మూడు హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు జరిపారు. తనిఖీల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు, నిల్వ పచ్చళ్లు, పొడులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. మరోసారి ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటల్ యాజమాన్యాన్ని అధికారులు హెచ్చరించారు.

## అదుపు తప్పి డివైడర్ ను ఢీకొన్న లారీ ప్రయాణికులు సురక్షితం

జోగులాంబ గద్వాల ఫిబ్రవరి 7,

ఉండవెల్లి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారుకు పెను ప్రమాదం తప్పింది. ముందు వెళ్తున్న లారీ ముందు భాగం కాస్త తగలడంతో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ముందు భాగం పూర్తిగా నూజ్జు నుజ్జు అయింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..

## తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోంది: కేటీఆర్

హైదరాబాద్ ఫిబ్రవరి 7,

తెలంగాణ కాంగ్రెస్ ఇచ్చిన 420 అబద్ధపు హామీల పాపానికి ఇప్పటివరకు 420 మంది రైతులు బలయ్యారని కేటీఆర్ ఆరోపించారు. అసమర్థులు అధికార పీఠమెక్కి అన్నదాతలను బలిపీఠం ఎక్కిస్తున్నారు. రుణమాఫీ, పెట్టుబడి సాయం అందించక పోవడం వల్లే ఈ అనర్థాలు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరు పెడుతోంది ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చి అన్నదాతల ఆత్మహత్యలను ఆపండి అని ట్వీట్ చేశారు.

## వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దాం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి ఫిబ్రవరి 7,

ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే...మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు.

అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. .

## వైకాపాలో చేరిన కాంగ్రెస్ నేత శైలజానాథ్

అమరావతి : ఫిబ్రవరి 7,న మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సాకె శైలజనాథ్ శుక్రవారం నాడు వైకాపా లో చేరారు . వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్రెడ్డి అయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుర. శైలజానాథ్ మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో పని చేస్తూ, ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుని ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించుకున్నాను. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా, పేదలకు వైద్య విద్య దూరం చేస్తున్నారు. గతంలో జగన్గారు విద్యా రంగంలో చేసిన అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టింది. ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది.

# రాష్ట్ర నాయకునిగా గుర్రం అజయ్ ఎన్నిక

నర్సంపేట: ఫిబ్రవరి 7,

ఆరుణోదయ సంస్కృతిక సమైఖ్య రాష్ట్ర నాయకునిగా ఎన్నిక జరిగిందని గుర్రం అజయ్ తెలిపాడు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, సూర్యాపేటలో రెండు అరుణోదయ సంస్కృతిక సమాఖ్య మహాసభ ఏర్పాటు చేశారని, మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని అన్నాడు. కళ కళ కోసం కాదని కళ ప్రజల కోసం అన్నాడు. నిత్యం ప్రజలు దోపిడీకి గురి అవుతున్న వారిని చైతన్య పరచడంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్యా ఎంతో ఉపయోగపడుతుందని, పాటల రూపంలో నాటికల రూపంలో గ్రామాల్లోకి వెళ్లి ప్రదర్శనలు చేయడం వల్ల ప్రజలు చైతన్య వంతులై సమాజానికి ఉపయోగపడుతారని వివరించాడు. పంట పొలాలల్లో అమ్మాలక్కలు పాటలు పాడుకుంటూ పని కష్టంను మరిచిపోయేవారని, నేడు సినిమా రంగంలోని పాటలు ప్రైవేట్ పాటలు అంటూ, ప్రజలని అర్ధం లేని పాటలు పాడుతూ మన సంస్కృతికీ దూరం చేస్తున్నారని అన్నాడు. కానూరి వెంకటేశ్వర్లు, రామారావు తమ జీవిత కాలమంతా కలకోసమే దారాపోసి ప్రజల్ని చైతణ్యం చేసారన్నాడు. ఇప్పుడు ఉన్నటువంటి కళాకారులు పేరుకోసం, డబ్బు కోసం కళని అమ్ముకుంటున్నారని తెలిపాడు. ఎంతో మంది అరుణోదయ సంస్కృతిక సమైక్య కళ రంగంలో పని చేసిన కలాకారులు అమరులను స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెల్లె వారన్నాడు. ఇప్పుడు ఉన్నటువంటి విష సంస్కృతులకు వ్యతిరేకంగా పోరాడుతనని అన్నాడు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజా ఎన్నికల నామినేషన్

## పిడుగురాళ్ల నుండి భారీగా తరలి వెళ్లిన కూటమి నాయకులు

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 7,

కృష్ణ,గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జిపి రెడ్డి గ్రూప్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ యాజమాన్యం పిడుగురాళ్ల స్కాలర్స్ డైరెక్టర్స్



జి,శ్రీనివాసరెడ్డి ఎం,జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి,బలపరిచిన అభ్యర్థి మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఆలపాటి రాజా కి సంఘీభావం తెలియజేస్తూ పిడుగురాళ్ల జిపి రెడ్డి స్కాలర్స్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో 20 కారులతో ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాసిం, బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా, రాష్ట్ర టీడీపీ కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరావు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు,12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలరావు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ, 20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్ కుమార్, 5వ వార్డు ఐటీడీపి కోఆర్డినేటర్ చాట్ల సునీల్, గంగయ్య, దూదేకుల ఖాసీం, స్కాలర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, పట్టభద్రులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు జండాలు ఊపి నామినేషన్ కి ర్యాలీగా వెళ్తున్న కార్లను ప్రారంభించారు.

# నకిలీ డాక్యుమెంట్లతో భూఆక్రమణ ఇద్దరు వ్యక్తుల అరెస్టు..

జమ్మికుంట ఫిబ్రవరి 7,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు, అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్టు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ వరగంటి రవి, తెలిపిన వివరాల ప్రకారం. ఎండి ఆరిఫ్ఉద్దీన్ అనే వ్యక్తి తనకు ఉన్నటువంటి సర్వేనెంబర్ 464 ప్లాట్ నెంబరు 4 భూమి విషయంలో కాటిపల్లి రాజు, కాటిపల్లి సంధ్య, కాటిపెల్లి లక్ష్మి, లు అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పత్రాలు లేకుండా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు తయారుచేసి ఆ స్థలంలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్నారని భూమి యజమాని ఎండి ఆరిఫ్ఉద్దీన్, పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ వరగంటి రవి తెలిపారు. వీరికి మద్దతుగా సామాజికవేత్త ముసుగులో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు, అనే వ్యక్తులు భూ యాజమానిని భయబ్రాంతులకు గురిచేసినట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకే వీరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట సిఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా శిక్ష తప్పదని సామాజికవేత్త ముసుగులో అక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఇలాంటి న్యూసెన్స్ క్రియేట్ చేసి ప్రజలను భయబ్రాంతులకు గురి చేసిన వ్యక్తులు తనకు సంబంధం లేని ఒక భూ వివాదంలో తలదూర్చి భూ యజమానిని ఇబ్బందులకు గురి చేసి వారిని భయబ్రాంతులకు గురి చేయడంతో జమ్మికుంట పోలీస్ స్టేషన్లో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు,ల పై కేసు నమోదు చేశామన్నారు, చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుక పోతుందని ప్రజలకు ఇబ్బందులు కలిగించే అలాంటి వారిపై ఉపేక్షించేది

# నేడు భారత 3వ రాష్ట్రపతి, భారతరత్న జాకిర్ హుస్సేన్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



డాక్టర్ జాకిర్ హుస్సేన్ భారత 3వ రాష్ట్రపతి గా మే 13 1967 నుండి 1969 మే 3 న మరణించినంతవరకు పనిచేశారు. ఫిబ్రవరి 8, 1897 న జాకిర్ హుస్సేన్ హైదరాబాదు భారతదేశం ( తెలంగాణ రాజధాని హైదరాబాద్)లో జన్మించాడు. ఇతని తండ్రి పఖ్తూన్ జాతికి చెందినవాడు. ఇతడు హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ జిల్లా ఖాయిమ్ గంజ్ కు వలస వచ్చాడు. హుసేన్ ఇటావా (ఉత్తరప్రదేశ్) లోని 'ఇస్లామియా ఉన్నత పాఠశాల' లో చదువుకున్నాడు, ఉన్నతవిద్య అలీఘర్ లోని ఆంగ్లో మహమ్మడన్ ఓరియంటల్ కాలేజిలో అభ్యసించాడు. ఆయన విద్యార్థిసంఘ నాయకుడిగా పనిచేశారు. హుసేన్ 23 సంవత్సరాల వయస్సులో ఢిల్లీ దగ్గర, ఒక జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దానికి జామియా మిల్లియా ఇస్లామియా అనే పేరు పెట్టాడు. తరువాత ఇతను విత్తశాస్త్రంలో పి.హెచ్.డి. చేసేందుకు, 'బెర్లిన్ విశ్వవిద్యాలయానికి జర్మనీ వెళ్ళాడు. జర్మనీలో ఉన్నప్పుడు గాలిబ్ జీవితగాధ, కవితాసంగ్రహాలను క్రోడీకరించాడు. భారతదేశానికి తిరిగి వచ్చి, జామియా మిల్లియా ఇస్లామియాకు మార్గదర్శకుడిగా మారాడు. బ్రిటిష్ వారితో పోరాటానికి, మహాత్మా గాంధీతో చేతులుకలిపి, "బేసిక్ విద్య" పై కఠోర పరిశ్రమ చేశాడు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించాడు. ఈ కాలంలో హుసేన్ ఉత్తమ దార్శనికుడిగా, భారత విద్యావిభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందాడు. తమ రాజకీయ ప్రత్యర్థియైన మహమ్మద్ అలీ జిన్నా చేతగూడా పొగడబడ్డాడు. తన వ్యక్తిగత సంపదనంతా భారతదేశానికి ధారబోసిన దేశభక్తుడు. భారత స్వాతంత్ర్యం తరువాత, అలీఘర్ ముస్లిం యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ పదవి చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్రథమ దశలో విద్యార్థుల ఉద్యమాలను, ముఖ్యంగా అలీఘర్ లో అదుపులో ఉంచుటకు ఇతని నియామకం ఎంతో ఉపయోగపడింది. వైస్ ఛాన్సలర్ పదవీకాలం ముగిసిన తరువాత 1956 లో పార్లమెంటు సభ్యునిగా నామినేట్ చేయబడ్డాడు. 1957 లో బీహారు గవర్నరుగా నియమింపబడి, పార్లమెంటుకు రాజీనామాచేశాడు. బీహారు గవర్నరుగా 1957 నుండి 1962 వరకు సేవలందించిన తరువాత 1962 నుండి 1967 వరకు భారత ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించాడు. తదనంతరం మే 13 1967 న భారతరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఇతని ప్రథమ ఉపన్యాసంలో "మొత్తం భారతదేశం నా ఇల్లు, ప్రజలందరూ నా కుటుంబం" అని పేర్కొన్నాడు. అత్యల్పకాలం రాష్ట్రపతి పదవి నిర్వహించిన మొదటి వ్యక్తి. రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. ఇప్పటి వరకు ఇద్దరు రాష్ట్రపతులు పదవిలో ఉండగా - డా.జాకీర్ హుస్సేన్, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ లు మరణించారు. ఈయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 1963 లో 'భారతరత్న' పురస్కారాన్ని అందించింది.

# గద్దర్ అవార్డుకు పోటీగా ఫిల్మ్ చాంబర్ అవార్డులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ( తెలుగు ఫిల్మ్ ఛాంబర్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఛాంబర్ నుంచి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకల్లోనే అవార్డులు ఇవ్వాలని

నిర్ణయించారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులతో పాటు ఫిల్మ్ ఛాంబర్ నుంచి అవార్డులు ఉంటాయని తెలిపారు. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు తన ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా

ఆవిష్కరించాలనే కట్టుబాటు పెట్టుకున్నారు. తెలుగు సినిమా పుట్టినరోజు జెండా రూపకల్పన బాధ్యతను పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. అయితే ఉగాది రోజున ప్రభుత్వం గద్దర్ అవార్డులు ఇస్తూంటే అంతకు ముందే తాము అవార్డుల వేడుక నిర్వహించుకుంటామని ప్రకటించడం చాలా మందిని ఆశ్చర్య పరుస్తోంది. ఫిల్మ్ చాంబర్ ఇప్పటి వరకూ ఎలాంటి అవార్డుల కార్యక్రమాలు పెట్టుకోలేదు. హఠాత్తుగా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే ఈ ఏడాది ఇవ్వడం లేదు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు నంది అవార్డులు ఇచ్చేవి. అయితే తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత వాటిని ఇవ్వడం మానేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఎలాంటి అవార్డుల ప్రకటన చేయలేదు. సింహ అవార్డులు ఇస్తామని ప్రతిపాదించారు కానీ కార్యాచరణలోకి రాలేదు. ఏపీలో ఓ సారి అవార్డుల్ని ప్రకటించారు. సినిమా ఇండస్ట్రీకి చెందినవారే అవార్డుల ఎంపిక కమిటీలో ఉన్నప్పటికీ ఇండస్ట్రీ వాళ్లే ఆ అవార్డులపై ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం అసలు పూర్తిగా పక్కన పెట్టేసింది. సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించడం పనికి మాలిన పని అనుకుంది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. పైగా సినీ పరిశ్రమతో అంత సన్నిహిత సంబంధాలు కొనసాగించలేదు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినీ అవార్డులు ఇస్తామని చెప్పింది. గద్దర జయంతి రోజున ఇస్తామని చెప్పి టాలీవుడ్ కు కబురు పంపింది. అయితే ఎవరూ ఆసక్తి చూపించలేదు. గద్దర్ పేరుతో ఏదో ఓ అవార్డు అంటే సరే కానీ.. పూర్తిగా నంది పేరు తీసేసి గద్దర్ పేరుతో ఇస్తామనేసరికి టాలీవుడ్ ఆసక్తి చూపించలేదు. ఈ కారణంగా ప్రక్రియ ముందుగా సాగలేదు. ఇటీవల పరిణామాలతో మళ్లీ కదలిక వచ్చింది. గద్దర జయంతి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉగాది రోజున గద్దర్ అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. ఈ అంశంలో టాలీవుడ్ అంత ఆసక్తిగా లేదని స్పష్టమవుతోంది. అయితే ప్రభుత్వ ఒత్తిడి కారణంగా తీసుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో గద్దర్ అవార్డుల కంటే ముందే.. ఫిల్మ్ చాంబర్ అవార్డులను ప్రకటిస్తే.. మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. గద్దర అవార్డుల పేరు మార్చాలని కొంత మంది ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నా సానుకూల స్పందన రావడం లేదని అంటున్నారు. అందుకే ఫిల్మ్ చాంబర్ సొంత అవార్డులను ప్రకటించిందన్న అభిప్రాయానికి ఎక్కువ మంది వస్తున్నారు.

# ఫిబ్రవరి 11న కలెక్టర్లతోఈసీ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 7, (న తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మె?దలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు,బ్యాలెట్‌బాక్స్‌లు, బూత్‌లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందుగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి కాగా.. రేపటి నుంచి జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. సర్పంచ్, వార్డమెంబర్లు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు దఫాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. సమావేశం తర్వాత.. ఎన్నికల షెడ్యూలుపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంటున్నారు. మె?త్తంగా ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి

వనపర్తి. ఫిబ్రవరి 7,

పట్టణములో జరిగిన పలు వివాహ వేడుకలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు మురళీ సాగర్ ఆహ్వానం మేరకు అస్కాని సుభద్రమ్మ శ్రీనివాసులు కుమారుడు ఉదయ్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. స్వర్గీయ మొల్గరి.బాలస్వామి రిపోర్టర్ కుమారుడు సంతోష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పుల్లయగారి.రామేశ్వరమ్మ ఊసే నయ్య పాతపల్లి కుమార్తె అంజలి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లవ్. తిరుమల్,స్టార్.రహీమ్,గోవిందు నాయుడు,పెద్దముక్కల.రవి తదితరులు ఉన్నారు.

# దూడల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## ఏపీ ఎల్ డి ఏ డిడి రాజశేఖర్:: ఆదోని డిడి రమణయ్య

కౌతాళం : ఫిబ్రవరి 7,

దూడల పెంపకంలో తగు జాగ్రతలు తీసుకుంటే దూడలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటాయని ఏ పి ఎల్ డి ఏ రాజశేఖర్ మరియు ఆదోని డిడి రమణయ్య పేర్కొన్నారు. శుక్రవారం బాపురం గ్రామంలో ఏర్పటు చేసిన దూడల ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ . దూడలకు నట్టల నివారణ మరియు వ్యాక్సిన్లు వేయించాలని మూడు నెలలకు ఒకసారి డి వార్మింగ్ తాగించాలని కోరారు. పశు పోషణ ఆహార సమతుల్యంగా ఉండాలని సంపూర్ణ ఆహారాన్ని అందించాలని పోషకాలు గల ఆహారాన్ని అందించాలని సూచనలు అందించారు. పశువులలో ఈతకు కనీసం నాలుగు నుంచి ఐదు నెలలు మధ్య ఉండాలని సూచనలు ఇచ్చారు. ఎదకు వచ్చిన పశువులను 24 గంటల లోపల ఎద సూదులు వేయించాలని సూచించారు. అనంతరం పుట్టిన దూడలను ర్యాలీగా నిర్వహించారు. అనంతరం రైతులకు టిడిపి నాయకులు మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు జగదీష్. మహేశ్వరి మరియు టిడిపి నాయకులు మోహన్ రెడ్డి. వెంకటరెడ్డి మరియు సబార్డినేట్ మొహమ్మద్ ఏ హెచ్ ఏ సైఫుల్. గోపాల్ మిత్ర రహీం భాషా పశుమిత్ర అజయ్ రాజకుమార్ పాల్గొన్నారు.

# 8 న పుట్టపర్తి లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చే ప్రజా గ్రీవెన్స్ 15 న ఓడి చెరువు లో ఎమ్మెల్యే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం

పుట్టపర్తి :07

తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం శనివారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 15 న శనివారం ఓడి చెరువులో ఎమ్మెల్యే ప్రజాగ్రీవెన్స్ సెల్అదేవిధంగా ఈనెల 15న శనివారం ఓడి చెరువు టిడిపి కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుల విభాగానికి ఓడిచెరువు ,నల్లమాడ , ఆమడ గూరు మండలాలతో పాటు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే ,మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలని పేర్కొన్నారు.

# యంత్రాలను వినియోగించి, లక్ష్యాలను అధిగమించాలి: ఆర్.జి-3 జి.యం సుధాకర్ రావు.

కమాన్ పూర్ ఫిబ్రవరి 7, (

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని సింగరేణి సంస్థ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.

శుక్రవారం ఓసిపి-1 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరము కలసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరము వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి-1 ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. అనంతరం బ్రేక్ లో ఉన్న కోమట్సు డంపర్ ను మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకు వచ్చి సంస్థ కు సుమారు కోటి రూపాయలు అదాచేసిన ఉద్యోగుల బృందానికి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.

కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హొరిజన్, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి.సత్య నారాయణ, పిట్ కార్యదర్శులు డి.టి.రావు, సదానందం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రంప్ కు కేఏ పాల్ వార్నింగ్

విశాఖపట్నం ఫిబ్రవరి 7,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వార్నింగ్ ఇచ్చారు. అక్రమవలసదారులను భారత్‌కు తరలించిన నేపథ్యంలో.. వారి కాళ్లు చేతులు కట్టేసి తీసుకురావటంపై కేఏ పాల్ సీరియస్ అయ్యారు. వాళ్లేమైనా ఉగ్రవాదులా.. రేపిస్టులా అని ప్రశ్నించారు. భారతీయుల కోసం తాను ఏమైనా చేస్తాని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే.. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అమెరికా పర్యటన రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# అమీన్ పూర్ లో హైడ్రా కమిషనర్ పర్యటన

సంగారెడ్డి ఫిబ్రవరి 7,

అమీన్ పూర్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన చేశారు. ఐలాపూర్ రాజ్ గోపాల్ నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఐలాపూర్, ఐలాపూర్ తాండ, చక్రపురి కాలనీలో ప్రాంతాల్లో పర్యటించారు. రాజగోపాల్ నగర్ ప్లాట్ ఓనర్స్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి సర్వే చేసి తమకు న్యాయం చేస్తామని వ్యక్తం చేశారు. ఐలాపూర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతుండగా హైడ్రా కమిషనర్ తో ముఖం వాగ్వాదానికి దిగాడు. దీంతో పోలీసులు ముఖీమ్ ను అక్కడి నుండి పంపించారు.

# ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యం

నందిగామ ఫిబ్రవరి 7,

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారితో పాటు ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కౌన్సిలర్లు మరియు కూటమి నేతలు కాకాని నగర్ కార్యాలయం నుండి నందిగామ మున్సిపల్ ఆఫీస్ కు ర్యాలీగా వచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.

అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ ద్వారా మున్సిపల్ ఛైర్మన్ టీడీపీ దక్కించుకుందని తెలిపారు. నందిగామను అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పనులు చేయకుండా దొంగ బిల్లులతో దోపిడీ చేశారని ఆరోపించారు. వాటి పై విచారణ చేసి తప్పుకుండా తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సౌమ్య వెల్లడించారు. ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయమే మా లక్ష్యమని, ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సారథ్యంలో నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ను నందిగామ మున్సిపాలిటీలో అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తామి, నందిగామ మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కారం చేయాలి.

కమాన్ పూర్ ఫిబ్రవరి 7

సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పలువురిని కలవడం జరిగిందని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య తెలిపారు.

సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఎంఎస్ఎస్ అనుబంధ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ యం రమాకాంత్ మరియు బి ఎం ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

ని కలిసి సింగరేణి పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. అనేక నష్టాలతో సతమతమవుతూ ఉన్న సింగరేణిని,ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి యాజమాన్యం యొక్క ఆదేశాలతో పని చేసి తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యం మయి భారత దేశానికి వెలుగులు ఇచ్చి మరియు అనేక లాభాలు వచ్చే విధంగా 30నుండి 40 సంవత్సరాలు సింగరేణి లో పనిచేసి పదవీవిరమణ పొందిన ఉ ద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు చాలి చాలని పెన్షన్ మరియు సరియిన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియ చేస్తూ ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం ఇవ్వడం జరిగింది.

పాల్గొన్న వారు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య,ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య,సంయుక్త కార్యదర్శి తోట మొండయ్య,ట్రెసరర్ వంగా రాజమ్మయ్య,

నాయకులు కొండ సమ్మయ్య,ప్రతాప్ రెడ్డి,కె పి యస్ ఐలయ్య,నూనె రాజేశం,వేపచెట్టు రాజయ్య, బందారి రాజయ్య,ఎ. సంపత్ కుమార్,మంతిని పోషం పాల్గొన్నారు.

# అధికారుల ముందే రైతు ఆత్మహత్యాయత్నం

ములుగు ఫిబ్రవరి 7,

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామ సభలో ప్రజా పాలనలో పెట్టిన అర్జీలకు దేనికి అర్హుడను కాలేదని మనస్తాపానికి గురై, రైతు కుమ్మరి నాగేశ్వరరావు , అధికారుల ముందే పురుగుల మందు తాగాడు. ముందుగా ఏటూరు నాగారం సామాజికాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కలెక్టర్ అంటే ఇలా ఉండాలి... నెటిజన్ల ప్రశంసలు

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేసిన పని సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కలెక్టర్ గా ఆయన తన బాధ్యతలను నిర్వహిస్తూనే విద్యార్థుల బాగోగులను పట్టించుకోవడం పై ప్రశంసల జల్లు కురుస్తుంది. భరత్ అనే పదో తరగతి విద్యార్థి ఇంటికి ఈరోజు తెల్లవారుజామున వెళ్లిన జిల్లా కలెక్టర్ చదువుపై ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థికి ముఖ్యమైన దశ అని, చదువును నిర్లక్ష్యం చేయకూడదని, తెల్లవారు జామున లేచి చదవు కుంటే బాగా మైండ్ లోకి ఎక్కుతుందని కలెక్టర్ భరత్ కు చెప్పారు. భరత్ తండ్రి మరణించారు. తల్లి భరత్ ను చేరదీసి చదవిపిస్తుంది. దీంతో భరత్ వద్దకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఐదు వేల రూపాయలు నెలకు ఆర్థిక సాయాన్ని పరీక్షల వరకూ ఇస్తానని ప్రకటించారు. ఫిబ్రవరి నెల సాయాన్ని కలెక్టర్ అందచేశారు. బాగా చదువుకుని తల్లికి గిఫ్ట్ ఇవ్వాలని కలెక్టర్ భరత్ ను కోరారు. ఈ విషయం తెలుసుకున్న అందరూ ఆశ్చర్యపోవడమే కాకుండా కలెక్టర్ చేసిన పనిని అభినందిస్తున్నారు.

నల్గొండ, ఫిబ్రవరి 7,

అసలే చలికాలం.. అందులోనూ పల్లెటూరు.. ఊరంతా గుప్పుగా మంచు తెరలు పరుచుకున్నాయి. చలికి.. కొక్కొరొకో కూతతో ఊరిని నిద్రలేపే కోడి కూడా ముడుచుకుని పడుకుంది. తెల్లవారుజామున ఐదు గంటలు...అప్పుడప్పుడే కొంత మంది ముసలివాళ్లు నిద్రలేచి చలిమంటలేసుకుంటున్నారు. పాలు పితికేవాళ్లు చలికి వణుకుతూనే తమ పనులకు ఉపక్రమిస్తున్నారు. అదే సమయంలో పెద్ద కారొకటి వచ్చి ఆగింది. అయితే గియితే.. పొద్దున్నే పాల వ్యాను రావాలి కానీ.. దాని కంటే ముందే వచ్చిన ఈ కారు ఎవరిదబ్బా అని అక్కడున్న వాళ్లు తదేకంగా చూస్తున్నారు. అందులో నుంచి టిప్ టాప్‌గా ఉన్న ఓ ఆఫీసర్ కిందికి దిగాడు. ఆయన వెంట మరో ఇద్దరు ముగ్గురు కూడా దిగారు. చకచకా ఓ ఇంటికి వెళ్లి.. టక్ టక్ మంటూ తలుపు కొట్టారు. ఇంత పొద్దున ఎవరబ్బా అనుకుంటూనే ఆ ఇంటి మహిళ తలుపు తీసింది.ఎదురుగా ఉన్న ఆఫీసర్‌ను చూసి...ఆమెకున్న నిద్రమబ్బు మొత్తం వదిలిపోయింది. "ఎవరూ ఈ సారూ.. ఇంత పొద్దుగల్ల మా ఇంటికి ఎందుకొచ్చిండు..?" అని ఆమె మనసులో ప్రశ్నల ఊట మొదలైంది. నోరు పెగల్చి ఎవలు కావాలే అని అడిగేలనుకుంటుండగానే.. ఆ సారే ఆమెను పలకరించాడు. భరత్ చంద్ర మీ అబ్బాయేనా.. పదో తరగతి చదువుతున్నాడు కదా.. అని అడిగితే.. అవును అన్నట్టుగా తలూపింది. అప్పటికీ ఆమె ముఖంలో ఉన్నఆశ్చర్యంతో పాటు ప్రశ్నార్థకాన్ని గమనించి.. తనను తాను పరిచయం చేసుకున్నాడు ఆ వ్యక్తి.ఆ వ్యక్తి ఎవరో కాదు.. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఆయన వెళ్లింది సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని శేరిగూడెంలోని విజయలక్ష్మి ఇంటికి. విజయలక్ష్మి కుమారుడు భరత్ చంద్ర ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నాడు. భరత్ చంద్రకు తండ్రి లేకపోవటంతో.. విజయలక్ష్మి కష్టపడి తన చదివిస్తోంది. భరత్ చంద్ర స్థితిగతులు తెలుసుకున్న కలెక్టర్ హనుమంతరావు.. తాను శ్రీకారం చుట్టిన కొత్త కార్యక్రమం "వేకప్ కాల్"లో భాగంగా.. ఉదయం ఐదున్నరకు వాళ్లింటికి వెళ్లి తలుపు తట్టి నిద్రలేపారు.పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఈ వేకప్ కాల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కలెక్టర్. ఇందులో భాగంగా.. పదో తరగతి చదువుతున్న విద్యార్థులను ఉదయాన్నే నిద్రలేపి..చదివించి పరీక్షలకు సిద్ధం చేయించాలన్నది కలెక్టర్ హనుమంతరావు ఉద్దేశం. ఈ క్రమంలోనే.. హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా రాత్రి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో నిద్రించిన కలెక్టర్..ఉదయం ఐదున్నరకే ఎలాంటి సమాచారం లేకుండా భరత్ చంద్ర ఇంటికి వెళ్లారు.ఈ సందర్భంగా.. భరత్ చంద్ర గురించి క్షేమ సమాచారం తెలుసుకున్న కలెక్టర్ హనుమంతరావు.. పరీక్షల కోసం ఎలా చదువుతున్నావని అడిగారు. పదో తరగతి అనేది ప్రతి విద్యార్థికి మైలు రాయి అని.. కష్టపడి చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి పరీక్షలు పూర్తయ్యేవరకు తానే సొంతంగా ప్రతి నెలా 5 వేల రూపాయలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి నెలకు గానూ 5 వేల రూపాయలను అప్పటికప్పుడు భరత్ చంద్ర చేతికి అందించారు. అంతేకాదు.. స్టడీ ఛైర్‌తో పాటు, ఎగ్జామ్ ప్యాడ్, కొన్ని పుస్తకాలు, పెన్నులు కూడా అందించారు. "నిన్ను చదివించేందుకు మీ అమ్మ ఎంతగానో కష్టపడుతోందని.. నువ్వు కూడా కష్టపడి చదివి పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ఆమెకు సంతోషాన్ని ఇవ్వాలి" అని భరత్ చంద్రకు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.తన ఇంటికి జిల్లా కలెక్టర్ స్వయంగా రావటం నమ్మలేకపోతున్నానని.. భరత్ చంద్ర తెలిపాడు. ఆయన తన ఇంటికి రావటం తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని.. కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకుంటానని.. భవిష్యత్తులో పోలీస్ ఆఫీసర్ అవుతానని చెప్పుకొచ్చాడు భరత్ చంద్ర. తన ఇంటి తలుపు తట్టి.. తన కుమారున్ని ప్రోత్సహించి, అండగా నిలబడిన కలెక్టర్‌కు విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపింది.

# హైదరాబాద్ టూ విజయవాడ రూ.99లకే

హైదరాబాద్, ఫిబ్రవరి 7, హైదరాబాద్-విజయవాడ మధ్య ఫ్లిక్స్ ఈవీ బస్సుల్ని తెలంగాణ రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈటీవో మోటార్స్‌తో కలిసి ఫ్లిక్స్ బస్ ఇండియా ఈ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఈవీ (విద్యుత్ వాహనాలు)లను ప్రోత్సహిస్తోందన్నారు మంత్రి ప్రభాకర్. ప్రతి వాహనం ఈవీ ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. ఈ మేరకు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచడం కోసం కొత్త విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 'రాష్ట్రంలో ఈవీ పాలసీ ప్రకారం, రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్‌ను 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇచ్చాము.. ఈ విధానం వల్ల కాలుష్యాన్ని తగ్గించడం, నగరంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడం సాధ్యమవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లుగా.. నగరంలోని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని.. ఇతర వాహనాలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడంలో ప్రభుత్వం సహకారం అందిస్తుంది' అన్నారు మంత్రి'ఈటో మోటార్స్ ఫ్లిక్స్ బస్ ఎలక్ట్రిక్ బస్సును మొదటిసారి తెలంగాణలో ప్రారంభించడం రాష్ట్రంలో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న కొత్త చర్యలు చూపిస్తాయి. రవాణా శాఖకి సంబంధించిన అన్ని నిబంధనలను పాటించాలి..ఈవీ బస్సుల వినియోగం పెరిగితే, భవిష్యత్తులో మరిన్ని రకాల ఈవీ బస్సులు ప్రవేశపెట్టాలి' అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు మూడు, నాలుగు వారాల తర్వాత నడుస్తాయని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆ తర్వాత విజయవాడ-విశాఖపట్నం మధ్య కూడా తమ బస్సుల్ని ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాదు సేవలు ప్రారంభమైన తర్వాత నాలుగు వారాల పాటు రూ. 99తో హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. కేవలం ఐదు గంటల్లో బస్సులు గమ్యానికి చేరుకుంటాయని.. అన్ని ప్రభుత్వ పథకాలు తమ బస్సుల్లోనూ వర్తిస్తాయని కూడాచెప్పారు. ఈ బస్సుల్లో 49మంది ప్రయాణించే సదుపాయం ఉందని.. రాబోయే రోజుల్లో స్లీపర్ కోచ్‌లతో బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం వలసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్

నరసరావుపేట, ఫిబ్రవరి 7,

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం చంద్రబాబు నాయుడు కాలనీ చెందిన పేదలు పొట్టకూటి కోసం ఉదయాన్నే నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు మిరపకాయలు కోయటానికి ఆటోలో వెళుతూ ఉండగా కనపర్తి దగ్గరకు వెళ్ళేసరికి అతివేగంగా వస్తున్న ఒక లారీ ఆటోని క్రాస్ చేస్తూ జరిగిన ప్రమాదంలో 18 మంది పేద వలస కూలీలు ప్రమాదానికి గురి అయ్యారు. తదుపరి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం తీసుకురాగా ఒకరికి ఇబ్బందికరంగా ఉందని కొంతమందికి కాళ్లు చేతులు విరగటాన్ని చెప్పిన వైద్యులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన విషయాలపై జాన్ పాల్ పరిశీలించారు. అనంతరం జాన్ పాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వలస కూలీలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం నీరు గారి పోవటం, ఆపదకు పేదలకు ఉపయోగపడకటం వలన, వలస కూలీలుగా చుట్టుపక్కల ప్రాంతాలకు పొట్టకూటికోసం ప్రతిరోజు ఉదయాన్నే వందలాదిమంది పేదలు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వారికి ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయని జాన్ పాల్ అన్నారు. అలాగే ప్రతిరోజు హైవేలలో యాక్సిడెంట్లు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని, ప్రభుత్వం వలస కూలీలలో అరికట్టటానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇటువంటి ప్రమాదాల వలన కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు పుస్తేల జయరావు, కొండా ప్రకాష్ తదితరులు ఉన్నారు.



# అన్న క్యాంటిన్ లో సినీ ప్రముఖులు

విశాఖపట్నం ఫిబ్రవరి 7,

విశాఖలో అన్న క్యాం టీన్ వద్ద ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది.రామా టాకీస్ అంబేద్కర్ భవనం వద్ద ఉన్న అన్నా క్యాంటీన్లో డాన్స్ మాస్టర్ ప్రముఖ దర్శకుడు రణం చిత్రం ద్వారా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న అమ్మ రాజశేఖర్ తో పాటుగా జబర్దస్త్ కమెడియన్ నటుడు ముక్కు అవినాష్ తల చిత్రం ద్వారా హీరోగా పరిచయం అవుతున్న నటుడు రాగిణి రాజ్ లు అన్నా క్యాంటీన్లో భోజనం చేశారు.ముందుగా క్యూలో నిలబడి టోకెన్ తీసుకొని అనంతరం సామా న్య ప్రజలతో కలిసి సంతోషంగా అన్నా క్యాంటీన్లో ఆహారం తీసుకు న్నారు అనంతరం దర్శకుడు అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ తన కుమారుడు రాగిణి రాజ్ హీరోగా పరిచయం అవుతున్న తలచిత్రం ప్రమోషన్ లో భాగంగా విశాఖ విచ్చేసామని మధ్యాహ్నం ఆకలి గా వేస్తున్న నేపథ్యంలో రామా టాకీస్ రోడ్డులో ప్రయాణంలో అన్నా క్యాంటీన్ వద్ద అన్నం తినేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వం పేదల కోసం క్వాలిటీ ఫుడ్ అందించడం ఎంతో శుభ పరిణామం అన్నారు అనంతరం నటుడు అవినాష్ మాట్లాడుతూ పేదవారి కోసం ప్రభుత్వం నాణ్య మైన ఆహారాన్ని అందిస్తుందని ఈరోజు దర్శకుడు అమ్మ రాజశేఖర్ ద్వారా అన్నా క్యాంటీన్ రుచి చూడగలిగానని సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేయడం తాను జీవితంలో మర్చిపోలేను అన్నారు.

# ఒంగోలు రూరల్ పోలీసుల ఎదుట హాజరైన రాంగోపాల్ వర్మ

హైదరాబాద్ ఫిబ్రవరి 7,

దర్శకుడు రాంగోపాల్ వర్మ శుక్రవారం నాడు ఒంగోలు రూరల్ పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఆయనను ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు విచారించారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ ఫోటోల మార్ఫింగ్ కేసులో విచారణకు ఆర్జీవీ హాజరయ్యారు. గతేడాది నవంబర్ 10న మద్దిపాడు పీఎస్లో ఆర్జీవీపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

# ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి

విజయనగరం ఫిబ్రవరి 7,

విజయనగరం జిల్లా గజపతినగరం సమీపంలో ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి చెందారు. మృతుడు మెంటాడ మండలం పెదమేడపల్లికి చెందిన . మార్పిన రామారావు (57) గా గుర్తించారు. అనారోగ్యంతో బాధిన పడ్డ రామారావు ను భార్య వైజాగ్ తీసుకువెళ్లే క్రమంలో మృతి చెందారు. జక్కువ నుండి విజయనగరం వస్తున్న పల్లె వెలుగు బస్సు ఎక్కారు. గజపతినగరం మండలం మదుపాడ సమీపంలో అనారోగ్యంతో మృతి చెందాడు ...

టౌన్ పోలీసులకు అప్పగించి వివరాలు వెల్లడించారు.

పక్క జిల్లాల్లో ×ప్రెస్ × అని తిరిగే వారి పై పోలీసులు దృష్టి సారించాలి

అక్షర పరిజ్ఞానం సామాజిక అవగాహన కనీస విద్యార్హతలు లేని అనేకమంది జర్నలిజాన్ని ముసుగు తొడుక్కొని చేస్తున్న ఆగడాలు చీకటి మాటు దందాలు అనేకం. సమాజంలో జర్నలిజం వృత్తిగా జీవిస్తున్న వారికి మచ్చ తీసుకొచ్చే విధంగా కొనసాగుతున్న ఈ కార్యకలాపాలపై గతంలో పోలీస్ శాఖ డేగ కన్ను వేసినా కంచె చేను వేసిందన్న చందంగా ఆ శాఖలో ఉన్న కిందిస్థాయి ఉ ద్యోగులతో ఈ నకిలీరాయుడులకు కానులకు కక్కుర్తి పడి సహకరిస్తుండటంతో చాప కింద నీరులా జిల్లాలో ఈ జర్నలిస్ట్ ప్రెస్ అనే స్టిక్కర్లు ద్విచక్ర వాహనంతో పాటు బీఎండబ్ల్యు కార్లకు కనిపిస్తుండడం పరిస్థితికి అద్దం పడుతుంది.

# మంత్రులకు ర్యాంకులు ఇచ్చిన సీఎం చంద్రబాబు

అమరావతి ఫిబ్రవరి 7,

మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి ర్యాంకులిచ్చారు. దస్త్రాల క్లియరెన్స్ లో తొలిస్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్, ఆఖరిస్థానంలో వాసంశెట్టి సుభాష్ వున్నారు. రెండు, మూడు స్థానాల్లో కందుల దుర్గేష్, కొండపల్లి, నాలుగు, ఐదు స్థానాల్లో మనోహర్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఏడు, ఎనిమిది స్థానాల్లో సత్యకుమార్, లోకేష్ వున్నారు. 9, 10 స్థానాల్లో బీసీ జనార్ధన్రెడ్డి, పవన్ కల్యాణ్, 11, 12 స్థానాల్లో సవిత, కొల్లు రవీంద్ర, 13, 14 స్థానాల్లో గొట్టిపాటి రవికుమార్, నారాయణ, 15, 16 స్థానాల్లో టీజీ భరత్, ఆనం రామనారాయణ రెడ్డిలు ఉన్నారు. 17, 18 స్థానాల్లో అచ్చెన్నాయుడు, రాంప్రసాద్ రెడ్డి, 19, 20 స్థానాల్లో గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, 21, 22 స్థానాల్లో అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, 23, 24 స్థానాల్లో కొలుసు పార్ధసారథి, పయ్యావుల కేశవ్ వున్నారు.

# కూతురిని వేధించిన వాడిని హతమార్చిన తండ్రి

నందికొట్కూరు ఫిబ్రవరి 7,

కూతురిని వేధించిన వ్యక్తిని తండ్రి రాడ్డుతో కొట్టి దారుణంగా హత్య చేసారు... నందికొట్కూర్ వాసి షేక్ అబ్దుల్ రహమాన్ కూతురిని అలీ ఖాన్(36) అనే వ్యక్తి వేధించాడు. ఈక్రమంలో చిన్నచింతకుంట మండలం తిరుమలాపూర్ లో ఈరోజు మళ్లీ ఆమెను వేధించాడు. దీంతో విషయం తెలుసుకుని.. నా కూతురిని వేధిస్తావా అంటూ అలీని బాలిక తండ్రి అబ్దుల్ రహమాన్ రాడ్డు తో కొట్టి హతమార్చాడు. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి విచారిస్తున్నారు.

# మల్లన్న తిరుగుబాటేనా...

## 10 మంది ఎమ్మెల్యేల సంగతి ఏంటీ



హైదరాబాద్, ఫిబ్రవరి 7,

కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా సాగుతున్న రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా మలుపు తిరిగాయి. ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ తీన్మార్ మల్లన్నగా మారిపోయాయి. ప్రభుత్వం చేపట్టిన సర్వేను.. బీసీల జనాభా లెక్కలను తప్పు పట్టిన తీన్మార్ మల్లన్న.. ఓ బహిరంగ సభలో ప్రభుత్వం చేపట్టిన గణనను ఉ× పోసి తగలబెట్టాలని పిలుపునిచ్చాడు.కేవలం ఈ వ్యాఖ్యలు మాత్రమే కాకుండా.. ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ తీన్మార్ మల్లన్నవ్యాఖ్యలు చేశాడు. ఇవి కాస్త రాష్ట్ర రాజకీయాలలో సంచలనంగా మారాయి. చివరికి మాజీ మంత్రి కేటీఆర్ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించేదాకా వెళ్ళింది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేటీఆర్ అలా మాట్లాడిన తర్వాత కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవకాశం లేకుండా పోయింది. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో తీన్మార్ మల్లన్న వ్యవహారం శైలి కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా మారిందని నాయకులు అంతర్గత చర్చల్లో పేర్కొంటున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వ్యవహార శైలి మార్చుకోకపోతే పార్టీ నుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ చేయాల్సి వస్తుందని హెచ్చరించిందని సమాచారం. అయితే దీనిపై తీన్మార్ మల్లన్న కూడా అదే స్థాయిలో స్పందించారని.. ఘాటు వ్యాఖ్యలు చేశారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తన యూట్యూబ్ ఛానల్ లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు తీవ్రస్థాయిలో వార్నింగ్ ఇచ్చినట్టు చర్చ జరుగుతుంది. "

నాకు నోటీసులు ఇవ్వడానికి మీరు ఎవరు?, కాంగ్రెస్ పార్టీ ఏమైనా మీ జాగీరా?, కాంగ్రెస్ పార్టీ అనేది మాది. నన్ను బెదిరించాలని చూస్తే నడవదు. నాకు అన్యాయం చేయాలని చూస్తే పండబెట్టి తొక్కుతా.. కొంతమంది ఎమ్మెల్యేలు కుల గణన సర్వే బాగోలేదని చెప్పకుండా.. పారదర్శకంగా ఉందని ముఖ్యమంత్రికి భజన చేస్తున్నారు. ఇది సమగ్ర కుల సర్వే కాదు.. అగ్రకుల సర్వే అని" తీన్మార్ మల్లన్న మండిపడ్డారని తెలుస్తోంది.తీన్మార్ మల్లన్న వ్యవహార శైలి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సుముఖంగా లేరని తెలుస్తోంది.. అంతర్గతంగా తీన్మార్ మల్లన్న పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. మరో వైపు కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా తీన్మార్ మల్లన్న వ్యవహార శైలిపై అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్టు సమాచారం. ఆయన నోరును అదుపులో పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని.. లేకపోతే పార్టీకి మరింత డ్యామేజ్ జరుగుతోందని వారు అధిష్టానం ఎదుట వాపోయినట్టు తెలుస్తోంది. " కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎమ్మెల్సీగా గెలిచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. కానీ ఆయన మాత్రం వ్యక్తిగత లాభం కోసం పనిచేస్తున్నారు. మంత్రి పదవి కోసం పోటీపడుతున్నారు. కానీ ఇలాంటి వ్యక్తుల వల్ల పార్టీకి చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఆయన నోటిని అదుపులో పెట్టుకునే విధంగా అధిష్టానం చర్యలు తీసుకోవాలి. లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడక తప్పదని" కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిష్టానం ఎదుట వాపోయినట్టు తెలుస్తోంది. మరి తీన్మార్ మల్లన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.

ఆ 10 మంది సంగతి ఏంటీ

కాంగ్రెస్ అంటేనే కయ్యాల పార్టీ. ఎక్కడా ప్రశాంతంగా ఉండదు. గొడవలు, వర్గపోరు.. ఎవరికి వారు మాట్లాడడం ఆ పార్టీలో చాలా కామన్. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అలకలు, ఆధిపత్య పోరు మధ్య 14 నెలల పాలన పూర్తి చేసుకుంది. బొటాబొటి మెజారిటీ ఉన్న రేవంత్ సర్కార్ బలం పెంచుకునేందుకు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంది. కానీ, వారు కూడా ప్రభుత్వంతో అంటీ ముట్టనట్లుగానే ఉంటున్నారు. ఇలాంటి తరుణంలో తాజాగా పది మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇవి ఆ పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఒక మంత్రికి వ్యతిరేకంగా జడ్చర్లలోని ఒక ఫాంహౌస్‌లో రహస్యంగా భేటీ అయినట్లు తెలిసింది. సుమారు గంటపాటు మత్రి తీరుపై చర్చించారని సమాచారం. మరోమారు కూడా సమావేశం కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.రహస్య భేటీకి ముందు రోజు పది మంది ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసినట్లు సమాచారం. మంత్రి తమను పట్టించుకోవడం లేదని వారు సీఎంకు ఫిర్యాదు చేశారని తెలిసింది. అయితే సీఎం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారని ప్రచారం జరుగుతోంది. మరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పాల్గొన ఎమ్మెల్యేలు ఎవరు.. ఏ మంత్రికి వ్యతిరేకంగా వారు సమావేశం అయ్యారు అన్నది మాత్రం తెలియడం లేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే కుమ్ములాట మొదలైంది. బహిరంగ విమర్శలు చేయడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వంటివి కొనసాగాయి. వాటినీ సీఎం చక్కదిద్దారు. ఇప్పుడు 14 నెలల తర్వాత మరోమారు అధికార పార్టీలో లుకలుకలు బయట పడ్డాయి. రహస్యంగా ఎమ్మెల్యేలు భేటీ కావడం చర్చనీయాంశమైంది.కాంగ్రెస్‌అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా మంత్రివర్గ విస్తరణ జరుగలేదు. రేపు మాపు అంటూనే కాలం వెల్లదీస్తున్నారు. దీంతో పదవులు ఆశిస్తున్న చాలా మంది సర్కార్ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. నామినేటెడ్‌పదవులు కూడా చాలా వరకు కాళీగా ఉన్నాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలపైనా ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రభుత్వం పనిచేస్తున్నట్లుగా పెద్దగా కనిపించడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై పార్టీలోని మాల, మాదిగ ఎమ్మెల్యేల మధ్య విభేదాలు పొడచూపాయి. వివేక్ వెంకటస్వామి, సంపత్ మధ్య బహిరంగంగానే మాటల యుద్ధంజరుగుతోంది. ఈ పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేస్తాయో అన్న టెన్షన్ క్యాడర్‌లో కనిపిస్తోంది. మరోవైపు కేసీఆర్ ప్రకటన చేసిన రెండు రోజులకే అసమ్మతి సమావేవం వెలుగులోకి రావడంతో కేసీఆర్ కాంగ్రెస్‌ను గట్టిగా కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్న చర్చ మొదలైంది.

# అడ్డగోలుగా ఇసుక దందా

ఖమ్మం, ఫిబ్రవరి 7 ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చెరువులు, వాగుల్లో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంతో పాటు ఆకేరు, పాలేరు నదుల నుంచి అక్రమార్కులు పెద్ద ఎత్తున



ఇసుకను తవ్వుతూ తరలించుకుపోతున్నారు. ఇదంతా మైనింగ్, పోలీస్, రెవె శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ముడు అందు ఏ ఒక్కరూ కిక్కురుమనడం లేదనే ఆరోపణలు వెల్లువత్తుతున్నాయి. పాలేరు ఏటిలో పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. పాలేరు పరివాహక ప్రాంతాల్లో భారీగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. రాత్రిళ్లూ పాలేరు వాగు నుంచి వందలాది ట్రిప్పుల ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టర్లు వేగంగా వెళ్తుండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఇళ్ల ముందు నుంచి నడవాలంటేనే భయపడిపోతున్నారు.కొన్ని ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు కూడా ఉండటం లేదు. కాకరవాయి, బీరోలు, కూడలి రాయపాడు, మోతే గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ద్వారా ఇసుకు తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సూర్యాపేట జిల్లా మోతీ చుట్టుపక్కల ప్రాంతాలకు ఇక్కడ నుంచి ఇసుక తరలిస్తున్నారని తెలుస్తున్నది. సీసీ రోడ్ల పేరుతో ఇసుక దోపిడీ చేస్తున్న తెలుస్తున్నది. తిరుమలాయపాలెం మం ఇసుక వ్యాపారం భారీగా జరుగుతుందనే ఆరోపణలున్నాయి. కూలీలను పె మరీ పెద్ద ఎత్తున ఇసుకను తోడుకెళ్లడంతో వేసవిలో నీటి ఎద్దడి అధికమయ్యే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు పడిపో నీటి ఎద్దడి ఏర్పడటంతో పాటు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఖమ్మం నగరంలోని అల్లీపురం రోడ్డు, సారధినగర్ ఏరియా, దానవాయిగూడెం వంతెన వద్ద, బైపాస్ రోడ్డు, ఇందిరానగర్, గొల్లగూడెం ఏరియా, మమత ఆస్పత్రి రోడ్డులో అడ్డగోలుగా ఇసుకను డంపు చేస్తున్నారు. బహిరంగంగానే ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తెచ్చి, డంపులు ఏర్పాటు చేస్తున్నారు. నగర కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయిఅక్రమార్కులు ట్రాక్టర్ ఇసుక రూ. 8 వేలకు పైగానే వసూలుచేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నగర పాలక సంస్థకు పన్ను చెల్లించకుండానే అక్రమార్కులు దోపిడీకి తెరలేపారు. ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలో ఆకేరు నుంచి కూడా భారీ ఎత్తున ఇసుకను తవ్వుతున్నారు.

# గంజాయి తరలిస్తూ పట్టుబడిన విలేకరులు

## -బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తో పాటు మరో ఇరువురు అరెస్టు

## -ప్రెస్ మాటున నకిలీల దంధాలు

జర్నలిజం పేరుతో పేస్ స్టిక్కర్లు తగిలించుకొని అక్రమ దందాలకు వసూళ్లకు పాల్పడుతూ జర్నలిజం వృత్తిని అపహాస్యం పాలు చేస్తున్న దుర్మార్గులు చట్టం దృష్టిలో తప్పించుకోలేరన్నదానికి నిదర్శనంగా అక్రమంగా గంజాయిని తరలిస్తూ ముఠా భద్రాద్రి జిల్లాలో పట్టుబడిన సంఘటన గురువారం రాత్రి వెలుగు చూసింది. వివరాలలోకి వెళ్తే..

భద్రాచలంలోహైదరాబాద్ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ అధికారులు గురువారం గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ దగ్గర జరిపిన వాహనతనిఖీల్లో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, అతని సోదరుడు పండగ వెంకటేశ్వర్లు, మరో వ్యక్తితో కలిసి కారులో తరలిస్తున్న గంజాయితో పట్టుబడ్డాడు.

భద్రాచలం ప్రాంతంలో గంజాయి రవాణా చేస్తూ, అనేకమంది అనేక సందర్భాల్లో పోలీసులకు పట్టుబడిన సంఘటనలు జరుగుతున్నాయి. పాత్రికేయులే గంజాయి తరలిస్తూ, పట్టుబడటం తీవ్ర సంచలనం సృష్టించింది. హైదరాబాద్ కు చెందిన నార్కోటిక్స్ అధికారులు స్థానిక బ్రిడ్జి చెక్ పోస్ట్ వాహనాలు తనిఖీలు చేసే సమయంలో వచ్చిన హ్యుండాయ్ గ్రాండ్ ఐ10 ఆస్టా(నంబర్: ంఖ37 ఃజ 5216) కారును తనిఖీ చేశారు. ఆ కారులో ఉన్న 81.950 కిలోల ఎండు గంజాయి వారికి లభ్యమైంది. ఆ గంజాయి తరలిస్తున్న ఆకారులోని ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని విచారించిన నార్కోటిక్స్ అధికారులు వారి వివరాలు రాబట్టారు. వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సోంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు (సూర్య పత్రిక విలేకరి) పట్టుబడ్డాడు. అతని తమ్ముడు మరో విలేకరి పండగ వెంకటేశ్వర్లు (తెలంగాణ కేసరి పత్రిక), ఛత్తీస్ గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, కుంట తాలూకా మర్లగూడ గ్రామానికి చెందిన మడవినంద కూడా పట్టుబడ్డారు. కారు, గంజాయి తో సహా స్వాధీనం చేసుకున్న అధికారులు వాటితోపాటు నిందితులను భద్రాచలం

# కీచక ప్రిన్సిపాల్ భాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

రంగారెడ్డి ఫిబ్రవరి 7,

చదువు చెప్పి విద్యాబుద్ధులు నేర్పాల్సిన వాడే కామాంధుడుగా మారాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని లయోలా స్కూల్ ప్రిన్సిపాల్ అత్యాచారయత్నం భాగోతం బయటపడింది. నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసారు. పాఠశాలలో చదివే విద్యార్థినిపై అత్యాచారయత్నం చేసినట్లు ఆరోపణ. గతంలోనూ తనపై పలు ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థినిలను లోబర్చుకొని అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. తాజా ఘటనపా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గత కొన్ని రోజుల క్రితమే విద్యార్థిని పై జరిగిన అత్యాచార ఘటన మరువక ముందే మరో విద్యార్థిని పై అత్యాచారయత్నం చేయడం చర్చనియామషంగా మారింది.

# లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వేద పఠణం

మేడ్చల్ ఫిబ్రవరి 7,

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కాప్రా లోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మూడు రోజులపాటు వేద పారాయణం జరిగింది. తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షకులు కాశీపతి సోమయాజులు బ్రహ్మర్షి కౌండిన్య శర్మ ఆధ్వర్యంలో దాదాపు 80 మంది వేద పండితులు నాలుగు వేదాలను పటించారు. వేదమంత్రోత్సవాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. లోక కళ్యాణార్థం పలు ఆలయాలలో ఈ పారాయణం జరుగుతుందని నగరంలో దాదాపు 140 మంది వేద పండితులు ఉన్నారని కాశీపతి సోమయాజులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రవి మూర్తి శర్మ, కిరణ్ పంతులు, హరి పంతులు పాల్గొన్నారు.

# ఉప్పల్ చిలుకానగర్ లో ఓ మహిళా హల్చల్

మేడ్చల్ ఫిబ్రవరి 7,

ఉప్పల్ చిలుకానగర్ లో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసి అధికారులు తొలగించారు. ఈ నేపథ్యంలో ఒక మహిళ అధికారులపై విరుచుకపడింది. ఆమె కళ్యాణపురి పార్క్ దగ్గర గత 20 సంవత్సరాల ను నుండి పాల బూతు నడిపిస్తోంఆఇ. అక్రమంగా నా బూతుని జిహెచ్ఎంసి అధికారులు కూల్చేశారని ఆందోళనకు దిగింది. జిహెచ్ఎంసి వాహనాల ముందు బైఠాయించింది.

# అభివృద్ధి - సంక్షేమమే అజెండా: కేఎల్ఆర్

మహేశ్వరం ఫిబ్రవరి 7,

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏడాదిలో జరిగిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే.... మరో 4 ఏళ్లలో రాష్ట్రాభివృద్ధి +పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని కేఎల్ఆర్ అన్నారు.

వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చి.. విజయానికి కృషి చేస్తామని కిచ్చెన్న మాట ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని లక్ష్మారెడ్డి కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విపక్షాలు సృష్టిస్తున్న గందరగోళం, కల్పిస్తున్న మైండ్ గేమ్ కు హస్తం క్యాడర్ ఆందోళన చెందవద్దని ఓ వేదికగా కేఎల్ఆర్ ట్విట్టర్ లో కోరారు.

# బీసీల కోసం మాట్లాడితే షోకాజ్ నోటీసులు ఇస్తారా -ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ ఫిబ్రవరి 7,

షోకాజ్ నోటీసులపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు. బీసీల కోసం మాట్లాడితే షోకాజ్ నోటీసులు ఇస్తారా. పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించడం తప్పు అంటున్నారు. యూపీఏ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు చేశారు.

కులగణనలో ఉన్న వ్యక్తులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలి. కాంగ్రెస్ క్లియర్గా ఉంది..సర్కార్ క్లియర్గా లేదు. నివేదికను నమ్మే పరిస్థితుల్లోలేరని అన్నారు. కొందరు నేతలు బీసీలను పార్టీకి దూరం చేస్తున్నారు. బీసీలను అణచివేయాలని చూస్తున్నారు. షోకాజ్ నోటీసులపై ఈనెల 12లోగా ఆలోచిస్తా. బీసీ సమాజంతో మాట్లాడుతా నోటీసులపై సమాధానం ఇస్తానని అన్నారు.

# పుంగనూరులో బీజేపీ సంబరాలు

చిత్తూరు ఫిబ్రవరి 7,

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు జగదీశ్ రాజు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరాల జల్లు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ బడ్జెట్ మధ్య తరగతి వారికి మరింత ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.

# సీనియర్ న్యాయవాది గంధం శివ పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

మంథని ఫిబ్రవరి 7,

హన్మకొండ జిల్లాలో ప్రముఖ సీనియర్ న్యాయవాది గంధం శివ గారిపై హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి తో పాటు మరికొంతమంది పోలీసులు చేసిన దాడిని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.

సదరు న్యాయవాదిపై దాడి చేయడమే కాకుండా నానా దూర్భాషలు ఆడి వారిపైనే కేసు పెట్టడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.రాష్టంలో విధి నిర్వహణలో కొన్నిచోట్ల కొంతమంది పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ రాజకీయ నేతల ప్రసన్నం కోసం.. పోస్టింగ్స్ కోసం న్యాయవాదులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం సర్వ సాధారణం అయిందన్నారు. హన్మకొండ ట్రాఫిక్ సిఐ మరియు పోలీసులు చేసిన దాడిపై కేసు కూడా నమోదు చేసిన ప్రభుత్వం వెంటనే విచారణ కూడా జరిపించి సదరు సిఐ తో పాటు పోలీసులను సస్పెండ్ చేసి, భవిష్యత్లో న్యాయవాదులపై ఎలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

# ఇళ్ల స్థలాల అర్జీలు స్వీకరించిన సీపిఐ నేతలు

విశాఖపట్నం ఫిబ్రవరి 7,

సీపీఐ ఆధ్వర్యంలో స్థలాల కోసం అర్జీలు స్వీకరణ కార్యక్రమం జరిగింది. విశాఖ మధురవాడలోని వాంబే కాలనీలో పేదల నుంచి ఇల్లు స్థలాల కోసం అర్జీలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ నాయకులు స్వీకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 26 జిల్లాలో పేదలకు ఇళ్ళు, ఇల్లు స్థలాలు కూటమి ప్రభుత్వం ఇవ్వాలని, ఎన్నికల సమయంలో పేదవారికి ఇల్లు ఇస్తామని చంద్రబాబు చెప్పారని అయితే ఇంకా కార్యరూపం దాల్చలేదన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి

నంద్యాల ఫిబ్రవరి 7, నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలానే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రం ఆర్ట్స్ కాలేజ్ నందు ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే జాబ్ మేళా గోడపత్రికను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ నంద్యాల నిరుద్యోగ యువతి యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ట్రాక్టర్ ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రిపొంగులేటి





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 07:ఇటీవల బోనకల్ మండల పరిధిలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన ఓ మహిళ కుటుంబాన్ని, గాయపడిన పలువురు మహిళలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అదేవిధంగా బోనకల్ లోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన గూడూరు వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఆదరించండి : సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 07: జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించి పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు.

అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అవకాశం ఉన్నచోట్ల సర్పంచ్ స్థానాల్లో, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు , కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని , పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు.

కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. రాను ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మోతిరం నాయక్ , కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు ముదం అరుణ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులైన పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతా : పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 7(భారత శక్తి):కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ జిల్లాల్లో అన్న విద్యావంతుల కోసం నిరంతరం పోరాడుతూ, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు, పట్టభద్రులను గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రులను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంతులైన ఓటర్లకే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏదాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ , నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని , నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టభద్రులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులకు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి , బిజెపికి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యావంతుల, పట్టభద్రుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని , బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించాలని అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు నాంపల్లి శ్రీనివాస్, వైద రామానుజ%శీ%, గాజుల స్వప్న, మామిడి చైతన్య , నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ ,రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలి: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 07:రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చిన స్థానిక పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుంటూ.శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాల్‌గా మారకుండా ముందస్తుగా పోలీస్ అధికారులు బందోబస్తు కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లు, బూత్‌ల వద్ద పరిస్థితులు, వనరులపై వివరాలు సేకరించాలని సూచించారు. సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేటగిరీల్లో పోలింగ్ బూత్‌లను విభజించి మేరకు బందోబస్తుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్న వారు, రౌడీ షీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఎవరెవరిపై కేసులు ఉన్నాయనే వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా సేకరించి, ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.అదేవిధంగా ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వారా నిందుతులకు శిక్ష పడి నిజమైన బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%ఆర్డర్ ప్రసాదరావు , ఏసీపీ వెంకటేష్, సాంబారాజు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# మస్తాన్ సాయి డ్రగ్స్ కేసులో

## రంగంలోకి నార్కోటిక్స్ పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి6(ఆర్ఎన్ఎ): విచ్చలవిడిగా డ్రగ్స్ వీడియోలు వైరల్‌గా మారడంతో నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించింది. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. తాజాగా వీరితో పాటు పార్టీల్లో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నా నార్కోటిక్స్ పోలీసులు. ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారు, ఎక్కడ పార్టీలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది పాల్గొన్నారు అనే అంశాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే గుంటూరులో రాహుల్ అనే వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. మస్తాన్ సాయి డ్రగ్ పార్టీ వీడియోలో ఉన్న వారందరూ పరారయ్యారు. మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్ పోలీసులు నిఘా పెంచారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యువతులను ట్రాప్ చేసి వారి నగ్న వీడియోలు చిత్రీకరించిన తర్వాత వాళ్లను బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడంటూ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే ఈ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన పార్టీలకు సంబంధించిన వీడియోలో బయటకు వచ్చాయి. అందులో చాలా మంది యువతీ యువకులు పార్టీలో డ్రగ్స్ తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వ్యవహారంపై రంగంలోకి దిగారు. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాలో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. వారాంతంలో మస్తాన్ సాయి ఇంట్లోనే డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. అయితే వీడియోలు బహిర్గతం అవడంతో అందులో ఉన్న వారు పరారీలో ఉన్నారు. వారి మొబైల్స్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏడు నుంచి ఎనిమిది సార్ల వరకు జరిగిన డ్రగ్స్ పార్టీల వీడియోలు బయటకు వచ్చాయి. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు మస్తాన్ సాయిని కస్టడీకి కోరుతూ నార్సింగి పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు మధ్యాహ్నం తీర్పు వెల్లడించే అవకాశం ఉంది. మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు.



# మార్గదర్శకంగా కుల సర్వే, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం

## కేటీఆర్, హరీష్ లకు బిసిల మాట్లాడే హక్కు లేదు

## ఒక్క పదవీ బీసీ, ఎస్సీలకు ఇచ్చారా?

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ఫైర్



కరీంనగర్, ఫిబ్రవరి 7(భారత శక్తి): కుల సర్వేను దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మార్గదర్శకంగా చేపట్టామని, సర్వేను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రోజు సభనుంచి వాకౌట్ చేసిన కేటీఆర్, హరీష్ రావులకు బీసీ సంక్షేమ గురించి మాట్లాడే హక్కు లేదని రాష్ట్ర రవాణ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. 1931 ఆంగ్లేయుల కాలంలో జరిగిన కులాల సర్వే తిరిగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వస్తె కుల సర్వే చేస్తామని, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కుల సర్వే చేసినమని చెప్పారు. సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహచర క్యాబినెట్ మంత్రులు ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ పక్షాన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. శుక్రవారం హుస్నాబాద్ లో ఆయన చాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బలహీన వర్గాల శాఖ మంత్రిగా క్యాబినెట్ నిర్ణయాలు ప్రభుత్వం జీవో ఇచ్చి ప్లానింగ్ బోర్డుతో సర్వే చేపించామని సిఎస్ ,ఇతర అధికారులు నిర్వహించారని చెప్పారు.ప్లానింగ్ బోర్డు సర్వే చేయడానికి పర్యవేక్షణ ,సమాచార సేకరణ కు 150 ఇళ్లకు ఒక గ్రూపింగ్ ,పర్యవేక్షకులు, ఒక సూపర్వైజర్ ,రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ చేయడానికి కలెక్టర్ పర్యవేక్షించారని, లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు సమాచార సేకరణ చేశారని తెలియజేశారు. కోటి 12 లక్షల ఇళ్లు తిరిగి సర్వే నిర్వహించామని చెప్పారు.మీరు సభ నుండి నిరసన అంటూవాకౌట్ చేశారు. మీరు బలహీన వర్గాల మీద ఏం హక్కు ఉంది.కనీసం న్యాయం చేయలేని వారు మీకు ఏం హక్కు ఉంది. నేను కూడా ఇస్తాదర్ అంటే ఈటెల రాజేందర్ గారిని మెడలు పట్టుకొని బయటకు పంపించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ,ప్రతిపక్ష నేత కేసీఆర్ ఉపపక్ష నాయకులు హరీష్ రావు ఒక పదవి బీసీ లకు ఇచ్చారా ఎస్సి లకు ఇచ్చారా..? బీజేపీ ముఖ్యమంత్రి బీసీ నీ చేస్తా అంది . ఆఖరుకు శాసన సభ పక్ష నాయకుడిని కూడా రెడ్డి ని చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విభజన మంచి సంప్రదాయం కాదంటూరు.దేశంలో మతం పేరు మీద విద్వంసాలు సృష్టించి ఓట్లు రాజకీయాలు వాడుకుంటుంది మీరు కాదా అని ప్రశ్నించారు.

# అబద్ధాలలో జగన్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే

విజయవాడ, ఫిబ్రవరి 7,

అబద్ధాలలో ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిన వ్యక్తి జగన్ అని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో పార్టీలో ఎవరినీ కలవలేదని ఎవరితో మాట్లాడలేదని తానే ఒప్పుకుంటున్నాడని, దాచుకోవడం దోచుకోవడం అంటే ఏంటో చూపించడానికే జగన్ 2.0 అవతారం ఎత్తబోతున్నాడని, పరిపాలనా దక్షతైన చంద్రబాబు పై విమర్శలు చేయడం జగన్ పిచ్చికి పరాకాష్ఠ అని దుయ్యబట్టారు. తాను దోచుకున్న సొమ్ము చంద్రబాబు గారు దోచుకున్నట్లు తాను చేసిన అప్పులు కూటమి ప్రభుత్వం చేసినట్లు జగన్ రెడ్డి చెప్పుకున్నాడని జగన్ రెడ్డి చెప్పున్న అప్పుల్లో 20,000 కోట్లు ఏప్రిల్, మే నెలల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసినవేనన్నారు. ఎన్నికల కోడ్ సమయంలో తెచ్చిన అప్పులతో రాష్ట్రానికి ఏం చేసారని ప్రశ్నించారు. జగన్ రెడ్డిలాగా చంద్రబాబు గారు రుషికొండ ప్యాలెస్ లు కట్టుకోలేదు, ఇంటి చుట్టూ కోట్లు పెట్టి ఇనుప కంచెలు కట్టు కోలేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి నెట్టి 8 లక్షల కోట్ల రాష్ట్ర సంపద దోచుకున్నాడని ఐదేళ్లలో విపత్తు నిధులు, పోలవరం, గ్రామపంచాయతీలు సహా కేంద్రం ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లించాడని డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ము 2,100 కోట్లు సైతం మింగేసిన తిమింగలాలని వ్యాఖ్యానించారు. ఐదేళ్లపాటు వేలాది మంది మహిళలపై అరాచకం చేసినా ఒక్కరిపై జగన్ చర్యలు తీసుకోలేదని సొంత తల్లికి, చెల్లికి అన్యాయం చేసిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్పడం విడ్డూరమన్నారు. గత ఐదేళ్లు తన నాయకులతో బూతులు మాట్లాడించిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు చెప్తున్నారని మండిపడ్డారు.

# నులిపురుగుల నివారణకు చర్యలు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ జిల్లా, ఫిబ్రవరి 7(భారత శక్తి ):నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఈనెల ఫిబ్రవరి 10తేదీన జిల్లాలో ఉన్న 1నుంచి 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో నులి పురుగుల నివారణ తీసుకోవాల్సిన చర్యలపై (జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్) సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ నులి పురుగులు ప్రమాదకరమని, వీటి తో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చన్నారు. నులి పురుగుల నియంత్రణ కీలకమైన అంశమని, దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వయంతో కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో జిల్లా వ్యాప్తంగా గుర్తించిన నాలుగు లక్షల 70 వేలకు పైగా ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు.జిల్లాలో మొత్తం 5,20,000 నులి పురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని తెలిపారు. ఆశా వర్క ర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, స్వయం సహాయక బృందాలు, తల్లిదండ్రులు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేసి ఏఎన్ఎం ల పర్యవేక్షణలో మాత్రలను పంపిణీ చేయాలన్నారు. అల్బెండజోల్ మందు విషయంలో తల్లిదండ్రులు అపోహలు వీడాలని ఇది పూర్తి సురక్షితమని ఆయన తెలిపారు. అలాగే మండల,జిల్లా స్థాయిలో ర్యాలీ, మారతాన్ రన్ వంటి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.ఎక్కడా మందుల కొరత రాకుండా చూసుకోవాలని జిల్లా వైద్యాధికారి శాఖను ఆదేశించారు. అలాగే గోడ పుత్రులను పాంప్లెట్లను తయారు చేయించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐసిడిఎస్, విద్యాశాఖ, కమిషనర్లు, ఎంపీడీవోలు సిడిపివోలు, డీఆర్డిఏ అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై రూపొందించిన వాల్‌పోస్టర్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు.



# సినిమా చూస్తుంటే.. కెప్టెన్ నుంచి ఫోన్: శ్రేయస్ అయ్యర్

అనూహ్యంగా తుది జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ సత్తా చాటాడు. భీకరమైన బౌలర్ జోఫ్రా ఆర్చర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇంగ్లండ్‌తో (%×అఒఱ్ఖు జం జుఅస్త్రశ్రీఖుఅఒ%) జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో శ్రేయన్ ఆకట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ మోకాలి గాయం వల్ల తుది జట్టు నుంచి వైదొలగడంతో శ్రేయస్‌కు ఛాన్స్ వచ్చింది. స్వల్ప వ్యవధిలో ఓపెనర్లు పెవిలియన్‌కు చేరిన అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన శ్రేయస్ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 94 పరుగులు జోడించాడు. ఈక్రమంలో కేవలం 36 బంతులకే 59 పరుగులు చేశాడు. అయితే, మ్యాచ్‌లో ఆడటంపై ఓ ఫన్నీ స్టోరీ ఉందని అయ్యర్ వెల్లడించాడు.



"మ్యాచ్‌కు ముందురోజు రాత్రి ఓ సినిమా చూస్తూ ఉన్నా. ఆ రాత్రంతా అలానే చూస్తూ ఉండాలనుకున్నా. ఎలాగూ ఛాన్స్ రాదనే భావన. అప్పుడే కెప్టెన్ రోహిత్ శర్మ నుంచి ఫోన్ వచ్చింది. విరాట్ కోహ్లీకి మోకాలిలో వాపు వచ్చింది. నువ్వు మ్యాచ్‌లో ఆడాల్సి ఉంటుందన్నారు. వెంటనే నా రూమ్‌కు వెళ్లి నిద్రపోయా. అందుకే, నాకు ఈ విజయం, ఈ ఇన్నింగ్స్ రెండూ గుర్తుండిపోతాయి. విరాట్‌కు గాయం కావడం వల్లే నాకు అవకాశం వచ్చింది. కానీ, నేను మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగానే ఉన్నా. ఎప్పుడైనా ఛాన్స్ వస్తుందని నాకు తెలుసు" అని శ్రేయస్ తెలిపాడు.

గతంలో నా ప్లేస్‌లో..

"ఇలాంటిదే గత ఆసియా కప్ సమయంలోనూ చోటుచేసుకుంది. నేను గాయపడటంతో నా ప్లేస్‌లోకి మరొక ప్లేయర్ వచ్చాడు. అతడు సెంచరీ సాధించాడు. ఇలా జరగడం ఆటలో సహజమే. నేను గత దేశవాళీ సీజన్ మొత్తం ఆడా. అక్కడ చాలా పాఠాలు నేర్చుకున్నా. ఇన్నింగ్స్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలో తెలుసుకున్నా. నా వైఖరిని మార్చుకోలేదు. నేను ఆడే విధానం మెరుగుపర్చుకున్నా" అని శ్రేయస్ తెలిపాడు.

# టెస్టులు ముగిశాయి.. 24 గంటల్లో జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ రిపోర్ట్?

ఆస్ట్రేలియా పర్యటన సమయంలో జస్‌ప్రీత్ బుమ్రా( కు వెన్నునొప్పి తిరగబెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ కూడా చేయలేకపోయాడు. నెల రోజులుగా అతడి ఫిట్‌నెస్‌పై అందరిలోనూ ఆందోళన నెలకొంది. ఇంగ్లండ్‌తో తొలి రెండు మ్యాచ్‌లకు అతడిని జట్టులోకి తీసుకోలేదు. మూడో వన్డేలో చోటు కల్పించిన మేనేజ్‌మెంట్.. బుమ్రాను జాతీయ క్రికెట్ అకాడమీకి పంపించింది. ఫిట్‌నెస్, గాయం తాలూకా టెస్టులను నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని సూచించింది. దీంతో ఇప్పటికే అక్కడికి వెళ్లిన బుమ్రాకు స్కానింగ్‌తో సహా ఇతర పరీక్షలు ముగిసినట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ వైద్య బృందం సమక్షంలో ఈ టెస్టులను నిర్వహించినట్లు తెలుస్తోంది. జనవరిలో ఒకసారి స్కానింగ్ తీశారని.. ఇప్పుడు మళ్లీ స్కానింగ్ చేసినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ రెండింటినీ న్యూజిలాండ్‌కు చెందిన వైద్యుడు రోవన్ స్కౌటెన్ పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.



అప్పట్లోగానే మార్పులు..

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ నాయకత్వంలోని స్క్వాడ్‌ను ఇప్పటికే బీసీసీఐ ప్రకటించింది. అందులో బుమ్రాకు చోటు కల్పించింది. అయితే, స్క్వాడ్‌లో ఏమైనా మార్పులు చేసుకోవాలంటే ఫిబ్రవరి 12 తుది గడువు. ఆలోగానే మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తే మాత్రం ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో ఆడటం ఖాయమే. అప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోనూ దిగుతాడు. అలాకాకుండా.. వెన్ను గాయం పూర్తిగా తగ్గకపోతే మాత్రం బుమ్రా విషయంలో మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోకపోవచ్చు. అప్పుడు బుమ్రా ప్లేస్‌ను మరొక పేసర్ లేదా స్పిన్నర్‌లలో ఎవరితో భర్తీ చేస్తారో చూడాలి. హర్షిత్ రాణాను ఎలాగూ ట్రావెల్ రిజర్వ్‌గా బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేశారు. అతడిని అలాగే ఉంచి వరుణ్ చక్రవర్తిని స్క్వాడ్‌లోకి తీసుకోనే అవకాశం ఉండొచ్చు.



# పరీక్ష రాయలేదు.. పెళ్లిలో కనిపించలేదు.. కుంబ్లే 10/74 ఫీట్‌కు 26 ఏళ్లు

: భారత్ – పాకిస్థాన్ మ్యాచ్‌లంటే ఏ క్రికెట్ అభిమానికైనా ఆసక్తి లేకుండా ఉంటుందా? గతంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగేవి. ఎప్పుడైతే ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయో.. అప్పట్నుంచి కేవలం ఐసీసీ టోర్నీల్లోనే భారత్ – పాక్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఫ్యాన్స్‌కు వస్తోంది. అయితే, ఎప్పటికీ గుర్తుండిపోయే అద్భుతమైన ఫీట్‌ను టీమ్ఇండియా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే 26 ఏళ్ల కిందటే సాధించాడు. ఆ రోజు కొందరు పరీక్షలకు హాజరుకాలేదు. మరికొందరైతే పెళ్లిళ్లకూ వెళ్లలేదు. ఈ అనుభవాలను తనతో ఫ్యాన్స్ పంచుకొన్నట్లు అనిల్ కుంబ్లే వెల్లడించడం గమనార్హం.

"ఫిబ్రవరి 7వ తేదీ వచ్చిందంటే నా ఫోన్ మెసేజ్‌లతో నిండిపోతుంది. గతేడాదే 10/74 ఫీట్‌కు సిల్వర్ జూబ్లీ జరిగింది. సోషల్ మీడియాలో ఇప్పుడు కూడా వైరల్‌గా మారిపోవడం ఆనందంగా ఉంది. ప్రతిఒక్కరూ ఇంకా గుర్తుపెట్టుకోవడం అబ్బురం అనిపిస్తోంది. ఎందుకంటే ఇలాంటి సన్నివేశం ప్రతిరోజూ జరగదు. కెరీర్‌లో ఇలాంటి క్షణాలు మరిచిపోలేం. దానితోనే మనల్ని గుర్తు పెట్టుకుంటారు. భారత్‌లో క్రికెట్‌కు ఉన్న ఆదరణ అందరికీ తెలిసిందే. ఇలాంటప్పుడు అభిమానులు కూడా బాగా కనెక్ట్ అవుతారు. నా కెరీర్‌లోనే హైలైట్స్‌లో ఇదొకటి. ఇప్పటికీ ఆ పోస్టర్ నా ఆఫీస్‌లో ఉంటుంది. ఈసందర్భంగా నాకు వ్యక్తిగతంగానూ కొన్ని అనుభవాలు ఎదురయ్యాయి.

చాలా రోజుల కిందట విమానాశ్రయంలో కొందరిని కలిశా. మాటల్లో భాగంగా.. నేను అప్పుడు మైదానంలోనే ఉన్నానని కొందరు చెప్పారు. మేం టీవీల్లో చూశామన్నారు. అప్పుడు నా వయసులోనే ఉన్న వ్యక్తులు కొందరు మేం ఆ రోజు పరీక్షను కూడా మరిచిపోయామని.. టీవీల ముందు నుంచి లేవకుండా మ్యాచ్‌ను చూశామని గుర్తు చేసుకున్నారు. మరికొందరేమో 'మేం చాలా చిన్న పిల్లలం. మా నాన్న, బంధువులు మాకు చెప్పారు. తర్వాత మేం యూట్యూబ్‌లో ఆ వీడియోను చూశాం' అని అన్నారు. అప్పుడు వారందరి మాటలు వింటుంటే భలేగుంది. నన్ను మళ్లీ పాత రోజులకు తీసుకెళ్లాయి.

అహ్మదాబాద్‌లో కొన్నేళ్లకిందట ఓ అభిమాని కలిశాడు. నేను పది వికెట్ల ప్రదర్శన చేసిన రోజే తన వివాహం అని చెప్పాడు. మధ్యాహ్నం ముహూర్తం. అయితే, వధువు సోదరుడు కొన్ని కార్యక్రమాలు చేయాల్సిఉంది. అతడి కోసం ఎంత వెతికినా కనిపించలేదట. పెళ్లి మండపంలోనూ ఎవరూ ఈ విషయాన్ని పట్టించుకోకుండా టీవీలో మ్యాచ్‌ను చూశారని అతడు చెప్పాడు. వ్యక్తిగతంగా ప్రతిఒక్కరూ సంబరాలు చేసుకున్నారు. నిజం చెప్పాలంటే నేను పది వికెట్లు తీస్తానని అనుకోలేదు. దాని గురించే ఆలోచన లేదు. ఐదారు వికెట్లు తీసే అవకాశాలు ఎక్కువే. ఎప్పటిలానే ఆ ఇన్నింగ్స్‌లోనూ బౌలింగ్ చేశా. నా కెరీర్‌లో పది వికెట్ల ప్రదర్శనతోపాటు మరొకటి చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. వెస్టిండీస్‌తో మ్యాచ్ సమయంలో గాయంతోనే బౌలింగ్ చేశా. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మెర్విన్ డిల్లియన్ వేసిన బౌన్సర్ తాకింది. ఆ తర్వాత 14 ఓవర్లు కట్టుతోనే బౌలింగ్ చేశా" అని కుంబ్లే గుర్తు చేసుకున్నాడు.


# ఆంధ్రప్రదేశ్‌కు పసిడి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ జట్టు పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. గురువారం జరిగిన ఫైనల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి జోడీ 25–23, 21–19 స్కోరుతో తమిళనాడు జట్టుపై విజయాన్ని నమోదు చేసింది.

ఆర్చరీ ఛాంపియన్లు దీపిక, జుయెల్: జాతీయ క్రీడల ఆర్చరీలో వెటరన్ దీపిక కుమారి.. 18 ఏళ్ల జుయెల్ సర్కార్ విజేతలుగా నిలిచారు. మహిళల రికర్వ్ సింగిల్స్ ఫైనల్లో దీపిక 6–4తో అంకిత (బిహార్)పై కష్టపడి గెలిచింది. మరోవైపు పురుషుల రికర్వ్ సింగిల్స్‌లో స్టార్ ఆర్చర్ తరుణ్‌దీప్ రాయ్‌కి షాక్ తగిలింది. సెమీఫైనల్లో అతడు 2–6తో జుయెల్ చేతిలో కంగుతిన్నాడు. అయినా అతడు కాంస్యం గెలిచాడు. కంచుపోరులో తరుణ్‌దీప్ 6–4తో ఇంద్ర చంద్‌ను ఓడించాడు. రికర్వ్ టీమ్ విభాగంలో ఝార్ఖండ్ జట్లు విజేతలుగా నిలిచాయి. దీపిక, కోమలిక, అంకిత భాకత్, తమన్నాలతో కూడిన మహిళల జట్టు 0–6తో మహారాష్ట్రను చిత్తు చేసింది.

# ఐసీసీ అవార్డు రేసులో త్రిష

దుబాయ్: తెలుగమ్మాయి గొంగడి త్రిష ( ఐసీసీ ఉత్తమ మహిళా క్రికెటర్ (జనవరి నెల) అవార్డు రేసులో నిలిచింది. ఇటీవల మహిళల అండర్–19 టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలవడంలో త్రిష కీలకపాత్ర పోషించింది. మొత్తం 309 పరుగులు సాధించిన ఈ ఆల్‌రౌండర్.. మహిళల అండర్–19 ప్రపంచకప్ చరిత్రలో సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. మరోవైపు పురుషుల విభాగంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉత్తమ ఆటగాడి అవార్డు కోసం పోటీపడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో 14 వికెట్లు పడగొట్టిన వరుణ్.. భారత్ 4–1తో సిరీస్ గెలవడంలో ముఖ్యపాత్ర పోషించాడు. పాకిస్థాన్‌తో టెస్టు సిరీస్‌లో అదిరే ప్రదర్శన చేసిన స్పిన్నర్ జొమెల్ వారికన్ కూడా ఈ అవార్డు రేసులో ఉన్నాడు. పాక్‌తో సిరీస్‌లో అతడు 19 వికెట్లు పడగొట్టాడు.



# వన్డేలకు స్టొయినిస్ వీడ్కోలు

ఛాంపియన్స్ ట్రోఫీ (%జప్తుఎ- జూఅశీఅం ఎతీశీజూప్త్రం% 2025) ముంగిట ఆస్ట్రేలియాకు పెద్ద షాక్! ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినిస్ వన్డేలకు వీడ్కోలు పలికాడు. ఈనెల 19న మొదలయ్యే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే ఆసీస్ జట్టులో సభ్యుడిగా ఉన్న స్టొయినిస్.. తక్షణం 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు గురువారం ప్రకటించాడు. ఎస్‌ఏ20 టోర్నీలో అయిన చీలమండ గాయం కారణంగానే అతడీ నిర్ణయం తీసుకుని ఉండొచ్చని క్రికెట్ ఆస్ట్రేలియా వర్గాల సమాచారం. "ఆస్ట్రేలియాకు వన్డేల్లో ఆడడం గొప్ప అనుభవం. దేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. వన్డేల నుంచి తప్పుకోవాలన్న నిర్ణయం కఠినమైందే. కానీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడానికి ఇదే సరైన సమయమని భావించా. ఇక నా కెరీర్‌లో తర్వాతి దశపై దృష్టి సారిస్తాను" అని స్టొయినిస్ తెలిపాడు.





2015లో ఇంగ్లాండ్‌పై వన్డేల్లో అరంగేట్రం చేసిన ఈ ఆల్‌రౌండర్.. 71 వన్డేలు ఆడి 1495 పరుగులు సాధించాడు. 48 వికెట్లు కూడా పడగొట్టాడు. 2018–19 సీజన్లో ఐసీసీ ఉత్తమ వన్డే క్రికెటర్ అవార్డు అందుకున్నాడు. 2023 వన్డే, 2021 టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన ఆస్ట్రేలియా జట్లలో స్టొయినిస్ సభ్యుడు. "పదేళ్లుగా ఆస్ట్రేలియా వన్డే కూర్పులో స్టొయినిస్ కీలక సభ్యుడు. అతడు సహజసిద్ధ నాయకుడు'' అని ఆస్ట్రేలియా కోచ్ మెక్‌డొనాల్డ్ అన్నాడు.

ఆసీస్‌కు ఎదురు దెబ్బ: ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన జట్టులో ఆస్ట్రేలియా కనీసం నాలుగు మార్పులు చేయనుంది.

# ఇన్ఫోసిస్- మైసూరు ఆఫీసులో లేఆఫ్‌లు.. 400 మంది ట్రైనీల తొలగింపు

: ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్(%×అటశీంఎం%) ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంతమందికి సంస్థ (%×అటశీంఎం%) తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు (%ఞఖఎశీటటం%) ప్రకటించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది.




గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలు (%ుతీఖఱఅవవం%)గా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ (%×అటశీంఎం%) నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

"ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది" అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది.

2022-23 నియామక ప్రక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

# హోమ్‌లోన్ తీసుకున్న వారికి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్.. ఎంత ఆదా అవుతుంది?

గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది.



వడ్డీ ఎంత తగ్గనుంది?

ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే (25 బేసిస్ పాయింట్లు) అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది.

రుణ గ్రహీతల ముందు రెండు ఆప్షన్లు

ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

గమనిక: పై ఉదాహరణలో మిగులు అనేది వ్యక్తుల రుణ మొత్తం, కాలవ్యవధిపై ఆధారపడి ఉంటుంది.

# మెప్పించని ఆర్‌బీఐ నిర్ణయాలు.. మూడో రోజూ సూచీలకు నష్టాలే

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. అందరూ ఊహించినట్లుగా వృద్ధికి ఊతం ఇచ్చేందుకు ఆర్‌బీఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లను తగ్గించినప్పటికీ.. 'తటస్థ' వైఖరిని కొనసాగించడం, బ్యాంకుల్లో లిక్విడిటీని పెంచేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు నష్టాల్లో కొనసాగాయి. నిఫ్టీ 23,600 దిగువకు చేరింది.



సెన్సెక్స్ ఉదయం 78,119.60 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,058.16) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభం నుంచి ఒడుదొడుకులు ఎదుర్కొంటూ వచ్చింది. ఇంట్రాడేలో 77,475.74 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 197.97 పాయింట్ల నష్టంతో 77,860.19 వద్ద ముగిసింది. నిఫ్టీ 43.40 పాయింట్ల నష్టంతో 23,559.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 15 పైసలు బలపడి 87.42 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.93 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2,888 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పెరిగిన ఓలా ఎలక్ట్రిక్ నష్టం.. దెబ్బకొట్టిన సర్వీసుల సమస్య

దిల్లీ: ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ( త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.564 కోట్ల నికర నష్టం వచ్చినట్లు శుక్రవారం కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. సమీక్షా త్రైమాసికంలో కార్యకాలపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.1296 కోట్ల నుంచి రూ.1045 కోట్లకు తగ్గినట్లు కంపెనీ తెలిపింది. అదే సమయంలో ఖర్చులు రూ.1505 కోట్ల నుంచి రూ.1597 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది.



"పండగ సీజన్ కారణంగా అక్టోబర్‌లో మెరుగైన అమ్మకాలు నమోదు చేసినప్పటికీ.. ఈవీ మార్కెట్‌లో పెరిగిన పోటీ, సర్వీసు సమస్యలను అధిగమించడం, నెట్‌వర్క్‌ను మరింత విస్తరించడం వంటి మార్కెట్ వాటా, మార్జిన్లపై ప్రభావం చూపాయి" అని కంపెనీ షేర్ హోల్డర్లకు రాసిన లేఖలో పేర్కొంది. ఓలా కస్టమర్ల నుంచి ఫిర్యాదుల పరిష్కారం, వారెంటీ ఖర్చుల కోసం రూ.110 కోట్లు ఖర్చు చేసినట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. టెక్నాలజీ ఆధునికీకరణ, జనరేషన్ 3 వాహనాలు తీసుకురావడం వల్ల వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆయా ఖర్చులు తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తంచేసింది. అలాగే, ఉద్యోగుల హేతుబద్ధీకరణ కోసం వన్‌టైమ్ పేమెంట్ కింద రూ. 13 కోట్లు ఖర్చయినప్పటికీ.. ఉద్యోగులకయ్యే ఖర్చు దాదాపు 17 శాతం మేర తగ్గినట్లు కంపెనీ తెలిపింది. నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు మరింత వెచ్చించనున్నట్లు తెలిపింది.

# రతన్ టాటా వీలునామాలో రహస్య వ్యక్తి పేరు

దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా ( అంటే లక్షల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగానే కాదు.. ఒక మహోన్నత మానవతామూర్తిగా, సమాజ సేవకుడిగా పేరు సంపాదించుకున్నారు. కాగా ఆయనకున్న వేల కోట్ల ఆస్తిని తన వద్ద పనిచేస్తున్న వారికి, పెంపుడు శునకాలకు ఇస్తూ వీలునామా రాసిన విషయం తెలిసిందే. కాగా తాజాగా బయటకు వచ్చిన మరో వీలునామా చూసి ఆయన సన్నిహితులు ఆశ్చర్యపోయారు. అందులో ఓ రహస్య వ్యక్తికి తన ఆస్తిలో రూ.500 కోట్లు ఇవ్వాలని రతన్‌టాటా పేర్కొన్నట్లు తెలుస్తోంది.



ఆ రహస్య వ్యక్తి జంషెడ్‌పుర్‌కు చెందిన ట్రావెల్స్ వ్యాపారవేత్త మోహిని మోహన్ దత్తా(అని పలు మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. మోహన్ దత్తా ఆరు దశాబ్దాలకు పైగా రతన్‌టాటా దగ్గర నమ్మకంగా పని చేశారు. తాజ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌లో భాగమైన తాజ్ సర్వీసెస్‌తో 2013 నుంచి మోహన్‌దత్తాకు చెందిన "స్టాలియన్ ట్రావెల్ ఏజెన్సీ" కలిసి పనిచేస్తోంది. టాటా గ్రూప్‌నకు చెందిన అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మోహన్‌దత్తా టాటా కుటుంబానికి చాలా సన్నిహితంగా ఉండేవారు. రతన్ టాటా మరణించినప్పుడు దత్తా ఆయనతో ఉన్న అనుబంధం గురించి మాట్లాడుతూ రతన్‌టాటా 24 ఏళ్ల వయసు ఉన్నప్పటినుంచి తనకు తెలుసని అన్నారు. తాను జీవితంలో ఎదగడానికి ఆయన ఎంతో సాయం చేశారని గుర్తు చేసుకున్నారు. డిసెంబర్ 2024లో ముంబయిలోని (ఎన్సీపీఏ)లో నిర్వహించిన రతన్ టాటా జన్మదిన వేడుకలకు దత్తాను ఆహ్వానించినట్లు సమాచారం.

రతన్ టాటా మరణానంతరం బయటకు వచ్చిన వీలునామాలో మూడు దశాబ్దాలుగా తనవద్ద పని చేస్తూ, తోడుగా ఉన్న వ్యక్తిగత సహాయకులు రాజన్ షా, సుబ్బయ్య, పెంపుడు శునకం టిటో పేర్లను చేర్చినట్లు సమాచారం. టాటాకు ఉన్న దాదాపు రూ.10,000 కోట్ల ఆస్తులు.. ఆయన నెలకొల్పిన ఫౌండేషన్‌లకు, సోదరుడు జిమ్మీ టాటాకు, తన సహాయకులు, ఇతరులకు చెందుతాయని అందులో రాసినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# హైదరాబాద్‌లో రూ.కోటి లోపు ఇళ్లనే కొంటున్నారు

, హైదరాబాద్: హైదరాబాద్‌లో నివాస గృహాల మార్కెట్ స్థిరంగా ఉన్నట్లు స్థిరాస్తి కన్సల్టింగ్ సేవల సంస్థ 'స్క్వేర్ యార్డ్స్' తాజా నివేదికలో పేర్కొంది. గత ఏడాదిలో 75,512 ఇళ్లు/ఫ్లాట్లు/విల్లాల అమ్మకాలు నమోదైనట్లు వివరించింది. 2023లో అమ్ముడైన 74,495 ఇళ్లతో పోలిస్తే ఈ సంఖ్య 1% అధికమని, విలువపరంగా చూస్తే రూ.39,949 కోట్ల నుంచి 13% పెరిగి రూ.45,190 కోట్లకు చేరిందని వెల్లడించింది. 'గత ఏడాది అమ్ముడైన ఇళ్లు/ఫ్లాట్ల సగటు విలువ రూ.60 లక్షలు. హైడ్రా చర్యలను పరిగణనలోకి తీసుకున్న కొనుగోలుదారులు తాము ఎంచుకున్న ఇంటికి సంబంధించిన అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించి, వాస్తవాలు నిర్ధారించుకున్నాకే తుది నిర్ణయానికి వస్తున్నందున కొనుగోళ్లు-అమ్మకాలు కొంత నెమ్మదించాయి. 2024 అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు 18% తగ్గేందుకూ ఇదే ప్రధాన కారణం.



కొనుగోలుదారులు 1,000-1,500 చదరపు అడుగుల విస్తీర్ణం, రూ.50 లక్షలు-రూ.1 కోటి మధ్య అమ్మకం విలువ గల ఇల్లు/ఫ్లాట్‌ల కొనుగోలుకు అధికంగా మొగ్గుచూపుతున్నారు. ఇతర ప్రాంతాలతో పోల్చితే పశ్చిమ హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు అధికంగా ఉంటున్నాయి. క్రయవిక్రయాలూ ఈ ప్రాంతంలోనే ఎక్కువగా ఉంటున్నాయి. సమీప భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణాలు, క్రయవిక్రయాలు పెరిగే అవకాశం ఉంది.

# ప్రజల మద్దతుతో బిజెపి పార్టీ శ్రేణుల కృషితో గెలుపు ఖాయం: బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, ఫిబ్రవరి 7(భారత శక్తి):సామాజిక సేవ చేసే వ్యక్తులు, పార్టీకి కట్టుబడి ఉన్న వ్యక్తులు అందరికి ఆమోద యోగ్యమైన వ్యక్తులను నిర్ణయించడం భారతీయ జనతా పార్టీ పార్టీ గొప్పతమని, జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి చెందిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య లు బారి మెజార్టీ తో వజయం సాధిస్తారని బిజెపి నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆశాభావం వ్యక్తంచేశారు. శుక్రవారం నగరంలోని ఓ పంక్షన్ హాలులో మాజీ కార్పొరేటర్లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల మద్దతుతో, బిజెపి పార్టీ శ్రేణుల కృషితో మా అభ్యర్థులు గెలుస్తారని స్పష్టంగా అర్థమవుతుందని, పార్టీ అభ్యర్థుల ఎంపికనే విజయానికి మార్గమన్నారు. అభ్యర్థులు ఇద్దర్జు ఎలాంటి మచ్చలేని నాయకులని కితాబిచ్చారు. దీనికి అనువుగా ప్రజలు కూడ బీజేపికి మద్దతు పలుకుతున్నారనీ, కరీంనగర్ ఎంపి, పెద్దలు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సజయ్ కుమార్ నాయకత్వంలో రాబోయే 20 రోజులు పార్టీ శ్రేణులమంతా ఐక్యమత్యంగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొసం బిల్లుకు మద్దతు పలికిన పార్టీ భారతీయ జనతా పార్టీఅని, ఎలాంటి ఎన్నికలు జరిగిన తెలంగాణ రాష్ట్రం లో ప్రజలంతా భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారనీ చెప్పారు.రాష్ట్రం లో గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు చూస్తుంటే ఒక్క అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి వేసిన చందంగా తయారైందన్నారు.నిర్ణయాలు ప్రకటించడం తప్పా ఆ నిర్ణయాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీస్కుంటున్న నిర్ణయాల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని లుకలుకలే తప్పు, ఒక వైపు ఎమ్మెల్యేలు డిన్నర్ మీటింగులు, మరో వైపు మంత్రుల అసంతృప్తితో కొట్టుమిట్టాడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్యం ఎవ్వరు డిన్నర్ మీటింగులు పెట్టవద్దని చెప్పే పరిస్థితికి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు దిగజారిందో అర్థమౌతుందని మండిపడ్డారు. ఇలాంటి పాలనపై ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పరిపాలనా స్పష్టంగా అర్థమవుతుందనీ గుర్తుచేశారు. ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఒక్క సంక్షేమ పథకం అయినా సరిగ్గా ఇచ్చారా...? అని ప్రశ్నించారు. గడిచిన 14 మాసాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంలో ప్రజలను మోసం చేస్తూ.. వస్తుందనీ, ఉచిత బస్సు పథకం మినహా ఏ సంక్షేమ పథకం ప్రజలకు సరిగ్గా అమలు కాలేదని విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వ పాలన చూసి నవ్వుకుంటున్న ప్రజలు, ఆ పార్టీకి అభ్యర్థులకు ఓట్లు వేసే పరిస్తితి కనిపించడం లేదనీ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంత అనువుగా ఉందొ ప్రజలకు తెలిపిందేనని, బడుగు బలహీనర్గాలకు అనువా బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న భారతీయ జనతా పార్టీ కి ప్రజలు మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పది సంవత్సరాలు పరిపాలన చేసిన పార్టీకి అభ్యర్థిని పెట్టే పరిస్తితి లేదనీ, 70 సంవత్సరాల చరిత్ర అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీలో గతం నుండి పనిచేస్తున్న అభ్యర్థులు దొరకని పరిస్తితి నెలకొందని చెప్పారు.కొత్త అభ్యర్థులను తెచ్చి టికెట్లు ఇచ్చుకున్న దౌర్భాగ్య పరిస్తితి కాంగ్రెస్ పార్టీలో నెలకొందని తెలిపారు. బీజేపీ పార్టీ సంఘు ప్రచార కర్తలుగా పని చేసిన నాయకులను ప్రజా క్షేత్రంలో పోటికి దింపిందనీ ,బీజేపీ పార్టీ నిబద్దతో అభ్యర్థులను బరిలోకి దింపిందనీ. అదే మా పార్టీ గొప్పతన్నారు. అత్యధిక ఓట్లు ఉన్న జిల్లా కరీంనగర్ లో మా పార్టీ శ్రేణులమంతా కలిసి బండి సంజయ్ నాయకత్వం లో కార్యచరణ ప్రకారం ప్రతి ఓటర్ ను కలిసి మద్దతు కోరుతామని చెప్పారు.బారతీయ జనతా పార్టీకి ఓటేయ్యాల్సిన అవశ్యకత గురించి... ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి గురించి ఓటర్లకు అవగాహన పరుస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు గెలిస్తే రాబోయే రోజుల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు చేయబోయే సంక్షేమాల గురించి వివరిస్తామని చెప్పారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న న్యాయం గురించి వివరించి మా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. కార్య క్షేత్రం ప్రతి ఓటర్ ను కలిసి మా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడుతాం. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారికి హెచ్చరిస్తున్నా 5 సంవత్సరాల మాజీ మేయర్ పదవి కాలంలో నగరంలో ఉండి ప్రజలకు పని చేసిన చరిత్రమమధాన్నారు.మీ నాయకుని లాగా దేశాల పర్యటన చేసే వ్యక్తినైతే కాదు. డిసెంబర్ 31, జనవరి1, 2 మీ నాయకులు ఎక్కడ ఉన్నారో మీరే ప్రశ్నించుకొవాలి. డిసెంబర్ 31 వచ్చిన పండగలు వచ్చినా ప్రజల మధ్య ఉండే పనిచేశాం తప్పా! మీ నాయకుడిలా శ్రీలంకల, దుబాయ్ దేశాల్లో ఎంజాయ్ చేసే అలవాటు మాకు లేదనీ ఆరోపించారు.మీ నాయకుడిలా ప్రతి రెండు నెలలకు ఒకసారి విదేశాలకు వెల్లి మసాజ్ లు చేస్కునే ఆలోచన మాకు లేదనీ చెప్పారు. మీ నాయకునిలా ఎవ్వరితో పడితే వారితో అసభ్యకరంగా వ్యవహరించడం మాకు రాదనీ , గతంలో వీకెండ్ మస్తీ, క్రాకర్ షోలలో మీ నాయకుడి చేసిన కార్యక్రమాలు ప్రజలందరికి తెలుసనీ ఆరోపించారు. మేము ప్యామీలీతో టూర్ వెల్లాం... దాన్ని వేరేలా వక్రీకరిస్తే వారి విజ్ఞతకే వధికేస్తమన్నారు.వారి మానసిక పరిపక్వత అలా ఉంది కాబట్టే వక్రబుద్దితో ఆలోచిస్తున్నారని, మానసిక స్థితి అంతే... సరిగ్గా లేదు. బాస్ మానసిక పరిస్తితి, శిష్యుల మానసిక పరిస్తితిబాగలేదనీ ఎద్దేవా చేశారు. వేము పార్టి విడిచిన నుండి మానసిక పరిస్థితి చెడిపోయిందనీ చెప్పారు. ఈసమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన స్థాయిలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 07:ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రులకు కల్పించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పిల్లలకు పాఠ్యాంశం సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, సబ్జెక్టు బోధించే అంశంలో ఉపాధ్యాయుల దగ్గర ఏవైనా లోపాలు ఉన్నాయా గమనించి అవసరమైన సలహాలను టీచర్లకు హెడ్ మాస్టర్ లు సూచించాలన్నారు. మార్కులపై మాత్రమే కాకుండా పిల్లలకు ఎంత వరకు అర్థం అవుతుంది, చివరి బెంచ్ విద్యార్థికి కూడా సబ్జెక్టుపై ఆసక్తి కల్గించేలా చేయాలని, టీచర్లకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో పిల్లలతో ఇంటరాక్షన్ ఎక్కువ జరగాలని, పిల్లల ఏకాగ్రత పెంచేలా బోధన చేయాలని అన్నారు. కొంత వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడాలని అన్నారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అర్హతకు 10వ తరగతి మార్కులే ప్రధానమని, ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్ళినప్పుడు 10వ తరగతి మార్కులను చూస్తారే గాని ధనిక, పేద వర్గాలని చూడరని అన్నారు.మనమంతా దృఢ సంకల్పంతో, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు.ప్రభుత్వ విద్యారంగం వైభవానికి మనమంతా కలిసి పని చేయాలని, ఒకే రోజు అద్భుతమైన మార్పు సాధ్యం కాకపోయినా పాజిటివ్ డైరెక్షన్ వైపు మనం పని చేయడం ప్రారంభిస్తే కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వ విద్యలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విద్యతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. అమ్మా, నాన్నలతో పాటు పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే అవకాశం గురువుకి దొరుకుతుందని, విద్యార్థులు మంచి విద్యను అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పని చేస్తున్నా మన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకోవాలని, ఉపాధ్యాయుడిగా ఎంత మందిని పిల్లలను ప్రయోజకులుగా చేశామనేది ముఖ్యమని, మన వల్ల ఇంత మంది పిల్లలు ప్రయోజకులు అయ్యారంటే మనకు గర్వంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ఉన్న ఆసక్తులను గమనించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని, పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, నమ్మకంతో సునాయసంగా పరిక్షలు రాసేందుకు కృషి చేయాలని, విద్యార్థుల విద్యా స్థితి గతులను పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు సహాకారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే దిశగా, విద్యా వ్యవస్థలో ప్రభుత్వం నూతనంగా కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో మారుతున్న బోధన పద్ధతులు, వస్తున్న ఫలితాలపై ప్రచారం కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసే లాగా చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 07: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాం ను సందర్శన చేసారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, గోదాములో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును సి.సి.టివి ద్వారా తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ, ఇంటర్మీడియట్ ఎంట్రెన్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్ వి.విక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 07: జవహర్ నవోదయ విద్యాలయం వచ్చే విద్యా సంవత్సరానికి 9 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి 8 న జరుగనున్న ఎంట్రెన్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు, తొమ్మిదవ తరగతి కోర్సుకు ఉదయం గం.11-15 నుండి గం.1-45 నీ. వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంట్రెన్స్ నిర్వహణకు 14 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, 13 కేంద్రాలు కామారెడ్డిలో, ఒక కేంద్రం నిజాంసాగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇందుకు 9వ తరగతి పరీక్షకు 1739 మంది, ఇంటర్మీడియట్ కు 2103 మంది విద్యార్థులకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రాల వద్ద 144 ( 163 బిఎన్ఎస్) సెక్షన్ విధించాలని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అవసరమైన మందులతో నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ని ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు తెలిపారు. పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే న్యాయవాదుల సమస్యల పరిష్కారం

## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు కు కృషి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 7(భారత శక్తి):న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణం లో పలువురు పట్టభద్రులను న్యాయవాదులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు వెళ్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటన్నిటిని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని గుర్తు చేశారు. తాను రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు.



# పదవీ విరమణ చేసిన హెూంగార్డ్ ను సత్కరించిన సిపిలి

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి7:సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ సుదర్శన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ శుక్రవారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత క్యాంపు లో అత్యుత్తమ ప్రతిభ

సంగారెడ్డి భారత శక్తి ప్రతి నిధి,ఫిబ్రవరి 07:అటానమస్ కళాశాలలో జరిగిన ఏడు రోజుల జాతీయ సమైక్యత శిబిరంలో మూడవరోజు,జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బి. మణికంఠ,వై. సాయిశ్రీకర్,అల్లంరాజు,అనన్య శ్రుతి,దినేష్ కుమార్,డేరంగుల హర్షిత,ఎం. పావని అలేఖ్య తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించారు. బోనాలతో పాటు పోతురాజు నృత్యాలతో ఉరుతలుగించిన వీరు 11 రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అబ్బురపరిచారు. వీరి ప్రతిభకు జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.సట్ల శోభా రాణి సి ఎం ఆర్ ఐ టి నుండి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కంటిజెంట్ లీడర్ శ్రీమతి ఓగురి నిఖిల ,జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రశంసలు కురిపించారు. అదనంగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్



పడాల తిరుపతి, డాక్టర్ కాంపల్లి అర్జున్, డాక్టర్ ఎలిజబెత్ రాణి, డాక్టర్ వి. రాజేశం, డాక్టర్ రావర్తి శ్రీనివాస్ తదితర అధ్యాపకులు వీరి ప్రదర్శనను లైవ్లో వీక్షించి అభినందించారు.

# ప్రతి ఇంటా ప్రగతి.. అదే పి-4 పాలసీ లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, ఫిబ్రవరి 7( భారత శక్తి ) : ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే దిశగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయనున్న పి-4 ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగా హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితిసింగ్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం, వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టి అత్యంత విజయవంతంగా నిర్వహించిన "జన్మ భూమి" కార్యక్రమం స్ఫూర్తిగా జీరో పావర్టీ, పి-4, నియోజకవర్గ విజన్ ప్లాన్ ను ఒక సమిష్టి శక్తిగా అమలు చేయాలన్నారు.అందుకు సంబంధించి రాబోయే 30 రోజుల్లో, ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూపాలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 7 నుండి 22వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేలో జిల్లా పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ రానున్న 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు.

# ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 24 వరకు ఇంటింటి న్యాయ ప్రచారము




కడప, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 07: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా శ్రీమతి జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు రిమ్స్ ఆవరణలో గల "జిల్లా సత్వర చికిత్స కేంద్రము ను టీం సభ్యులతో విజిట్ చేసి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు ఇలాంటి చికిత్స సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి, ఇందుకోసం గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంటింటి ప్రచారాన్ని ఫిబ్రవరి 10వ తేదీ నుండి ఫిబ్రవరి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఇంటింటి ప్రచారంలో గౌరవ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారు 11 టీంలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో ప్యానల్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటరీలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు వైద్యాధికారులు భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొంటారు.

"కడప రిమ్స్ ఆవరణంలో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రము ఎన్నో సదుపాయాలు గల ఈ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి, ప్రత్యేక పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి, ప్రస్తుత సమాజంలో ప్రత్యేక పిల్లలు కూడా ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారు, వీరి కోసం గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 పథకములను ప్రవేశపెట్టినది, సద్వినియోగం చేసుకోవాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో కడప మరియు ప్రొద్దుటూరు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ అధికారి శ్రీరమేష్, ప్రోగ్రాం మేనేజర్ శ్రీ నవీన్ కుమార్, పీడియాట్రిక్ డాక్టర్ శ్రీమతి విష్ణు వందన, వైద్యులు సిబ్బంది, పానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్ జి



ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (భారత శక్తి): వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డిప్యూటీ ఎన్నికల అధికారి సి హెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఏపిఓ ల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఓ, ఏపీవో వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ, ఏపిఓ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం -16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు. అలాగే స్టాట్యూరీ నాన్ స్టాట్యూరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ (ఏఆర్ఓ) వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సూపరిండెంట్ శివ కుమార్, ఎన్నికల శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





కరీంనగర్, ఫిబ్రవరి 7(భారత శక్తి):కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఛాంబర్లో నామినేషన్ వేశారు. ముందుగా నగరంలోని మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, వేదపండితుల, తల్లితండ్రులు ఆశీర్వాదం తీసుకొని నామినేషన్ వేశారు. అనంతరం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి... సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తాననీ చెప్పారు. తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేశారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని, ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానని స్పష్టం చేశారు. నామినేషన్ కోసం పెద్దఎత్తున బారి ర్యాలీనీ కలెక్టరేట్ వరకు వస్తుందనీ చెప్పారు. కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొనియాడారు. పార్టీ పథకాలతోపాటుగా నరేంద్రుడి నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు..

# చికెన్, కోడిగుడ్లు తినండి, ఇమ్యూనీటి పెంచుకోండి:జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 7(భారత శక్తి):ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన కోళ్ళ వైరస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎలాంటి ఇబ్బందీ లేదని, ఈ వైరస్ ఏమిటో ఇంకా గుర్తించలేదని రాజన్న సిరిసిల్ల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి. రవీందర్ చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకటీ రెండు చోట్ల కోళ్ల ఫారాల్లో ఏర్పడిన వైరస్ వలన ఇబ్బంది అయిందే తప్ప మిగతా అంతటా బాగానే ఉందనీ తప్పుడు ప్రచారాలు, వదంతులు నమ్మవద్దనీ,తెలంగాణ లో వైరస్ ప్రభావం లేదనీ, పౌల్ట్రీ పరిశ్రమ బాగానే ఉందన్నారు. చికెన్ ను వేడి చేసిన తర్వాత తింటామని, కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేదనీ చెప్పారు. ప్రజలందరి అందరూ చికెన్, కోడి గుడ్లు తినాలనీ,ఇమ్యూనీటి (వ్యాధి నిరోధక శక్తి) పెంచుకోవాలన్నారు. 100 గ్రాముల చికెన్ తింటే 27 గ్రాముల ప్రోటీన్ లభిస్తుందనీ, తక్కువ ధరలో లభించేది చికెన్, కోడి గుడ్లు మాత్రమేనని, పిల్లలకు ఎంతో ఆరోగ్యకరమని చెప్పారు.తరుచు కోళ్ల ఫారలను శానిటేషన్ చేసుకోవాలి, కొత్త వ్యక్తుల్ని ఫారం దగ్గరికి రానివ్వకూడదనీ స్పష్టం చేసారు. కోళ్ల దానాలో మక్కలు, సోయా, మినరల్ ఉంటాయనీ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కోళ్ల వాహనాలను చెక్ చేసిన తర్వాతనే అనుమతి ఇవ్వాలని చెప్పారు.

# రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలి : కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



( భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 07: కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన నీలం చిన్న రాజులు ప్రమాణ స్వీకార కార్యక్రమం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 11.44 నిమిషాలకు బీజేపీ మాజీ అధ్యక్షురాలు అరుణా తార నుండి నీలం చిన్న రాజులు జిల్లా అధ్యక్ష బాధ్యతను స్వీకరించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలనీ, వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్, ఎంపిటిసి, జడ్ పిటిసి, కౌన్సిలర్ ఇలా అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచేల ఇప్పటి నుండే పని చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. పార్టీ లో పని చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త అయితే పోటీ చేయాలి లేకపోతే పోటీ చేసిన కార్యకర్త కోసం పని చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ విస్తరించి అంతట గెలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీలు బీజేపీ గెలిచేలా ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేయాలనీ అన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy